
తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

జూన్-2020 ₹20/-

అనుబంధం
ప్రముఖ కార్టూనిస్ట్
శర్మగారి కార్టూన్ పుస్తకం



గోతెలుగు.కామ్ మరియు హాస్యానందం

సంయుక్తంగా నిర్వహించబోతున్న **కార్టూన్ల పోటీ !**

ఆడవారికి జడ, మగవారికి మీసం, గడ్డం, బట్టతల, చింపిరి జుట్టు..
ఇలా జుట్టు సబ్జెక్ట్ మీద మన కార్టూనిస్టులు ఎన్నో
కార్టూన్లు వేశారు...
ఇదే సబ్జెక్ట్‌పై వెరైటీగా **క్యాప్షన్‌లెస్ కార్టూన్లపోటీ**
నిర్వహిస్తోంది గోతెలుగు.

**మొదటి బహుమతి రూ.5,000/-**
**రెండవ బహుమతి రూ.3,000/-**
**మూడవ బహుమతి రూ.2,000/-**
**ఇవేకాక రూ.1,000/-చొప్పున 20 ప్రత్యేక బహుమతులు**

మీ జుట్టు...సారీ మీ కార్టూన్లు మాకు చేరాల్సిన చివరాఖరు తేదీ
**15 జూలై 2020**

**gotelugucontent@gmail.com**

కార్టూన్లు మెయిల్ చేసేటప్పుడు సబ్జెక్ట్ ప్లేస్‌లో <u>కార్టూన్ల పోటీకి</u>
అని స్పష్టంగా పేర్కొనడం మర్చిపోవద్దు....


గోతెలుగు.కామ్
సాహిత్యఘని
కథలు * కార్టూన్లు * నవలలు * సమీక్షలు

హాస్యానందం పి.డి.ఎఫ్ ను గోతెలుగు. కామ్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని చదువుకోవచ్చు..!
ఉచితంగా!!

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

# హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక


సంపాదకులు: రాము.పి

**జూన్-2020 ✦ 18వ సంవత్సరం ✦ 192 వ సంచిక**


*Publisher& Editor*- Ramu.P

*Full Pillar*- Bnim

*Well Wishers:*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Mallik, Sanku
T.Chandra Sekhar

*D.T.P*
P. Ramalakshmi, 9440304993

*Perpetuals*
A.Dayakar, Ramakrishna,
Lepakshi, Bannu, Krishna
Bachi,Nagisetty, Nagraj, Venkat


ముఖచిత్రం:
అమృతఅయ్యార్
కార్టూన్: దయాకర్


సంవత్సర చందా
రూ.300/-

2 సంవత్సరాల చందా
రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)



Editorial Office: **HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503,**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**





Hyderabad & Secunderabad Distributors:
**Charminar News Agencies,**
1-6-176/1, M.G.Road,
**Secunderabad**, Ph:8179627830
**Hyderabad.** Ph:8919181332


**ఓ చక్కటి చిరునవ్వే**
**ప్రతి ఇంటా అందమైన ఉషోదయం!**

## హాయ్...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు... సన్నిహితులకు**
**హాస్యాభివందనాలు**

ప్రస్తుతం మనమందరం ఓ కొత్త జీవన విధానంలో బ్రతుకుతున్నాం! ప్రపంచం మొత్తాన్ని గడగడ లాడిస్తున్న 'కరోన' బారిన పడకుండా మన ప్రభుత్వాలు ఏర్పరిచిన సరికొత్త 'లైఫ్‌స్టైల్' ఇది. కష్టనష్టాలను చూసి బాధ పడితే ఏవీ తీరవు... అడుగు ముందుకు పడదు... అందుకే జరిగిన మంచిని ఒకసారి గమనిద్దాం!

కాలుష్య నివారణ కోసం కోట్లు కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వాలకు పైసా ఖర్చులేకుండా మన జీవనదులు నిర్మలంగా మారడం నిజంగా మనం చాలా సంతోషించవలసిన అంశం!
అలాగే మన భూమి, గాలి కూడా కాలుష్య కోరల్లోంచి ఊపిరిపీల్చుకున్నాయి.
ఇక ఆఫీసులు, వ్యాపార కేంద్రాలే తమ ప్రపంచం అనుకునే జీవులకు ఇల్లు, కుటుంబం ఎంత బాగుంటుందో తెలియ చేసింది ఈ పరిస్థితి. ఇంట్లో వంట గది ఎక్కడుందో కూడా తెలియని చాలామంది మగ మహారాజులకు వంట నేర్పించిందీ లాక్‌డౌన్!
కష్టకాలంలో ఆదుకున్న మనసున్న మహా రాజుల్ని మనకు పరిచయం చేసిందీ కాలం... మొత్తం మీద ఈ 'కరోనా లాక్‌డౌన్' మనందరికీ ఒక గుణపాఠంగా భవిష్యత్తులో మనం ఎలా బ్రతకాలో నేర్పించింది. అందరూ ఆనందంగా... ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ...

Ramu.P



మీ సలహాలు, సూచనలు
పత్రిక మనుగడకు సోపానాలు.
మీ అభిప్రాయాలు కింది
మెయిల్‌కు పంపండి
hasyanandam.mag@gmail.com

Smile in every page Satisfaction in every smile

## ఎక్కడెక్కడ ఏ ఏ నవ్వులున్నాయో...


**కథలు**

| | | |
|---|---|---|
| పెద్ద రచయితగారి ఇంటర్వ్యూ | -గంగాధర్ వడ్లమన్నాటి | -16 |
| సరదా టీ.వీ. వార్తలు | -భీమరాజు వెంకటరమణ | -35 |
| మతిమరుపు మురళి | -అవ్వారు శ్రీధర్ బాబు | -37 |
| అప్పారావు సెల్ఫీ గోల | -దుర్గమ్ భైతి | -42 |
| కుడి ఎడమైతే | -కౌలూరి ప్రసాదరావు | -44 |

**సీరియల్స్**

| | | |
|---|---|---|
| సుందరి-సుబ్బారావు | -మల్లాది వెంకటకృష్ణమూర్తి | -12 |
| ఇందు చందు-నవ్వులవిందు | -కండ్లకుంట శరత్‌చంద్ర | -38 |
| దెయ్యాల కొంప | -కోలపల్లి ఈశ్వర్ | -46 |

**శీర్షికలు**

| | | |
|---|---|---|
| శంకర్‌గారి రేఖాశీస్సులు | -శంకర్ నారాయణ | -8 |
| హాస్యానంద శతకం | -కంచనపల్లి ద్వారకానాథ్ | -10 |
| ఫన్ పంచ్ | -గుండు సుదర్శన్ | -50 |

**ప్రత్యేకం**

| | | |
|---|---|---|
| పొరుగింటి పుల్లకూర రుచి | -జయదేవ్ | -10 |

**కరోన పంచ్ బిట్స్ -కండ్లకుంట శరత్‌చంద్ర**
*(చేయి కడుక్కొని మరీ చదవండి)*

ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ శర్మగారి కార్టూన్లతో
అనుబంధ పుస్తకం- 19 నుండి 34 పేజీల వరకు.

**కార్టూన్ శీర్షికలు...**

| | |
|---|---|
| సినీటూన్ | -4 |
| రాజ'కీ'యం | -5 |
| నవ్వులబడి | -6 |
| బుజ్జి హనుమా! | -7 |
| ప్రోత్సాహక బహుమతులు | -10 |
| టింకు | -14 |
| మన జనాలు | -15 |
| ఆఫీస్ టూన్ | -36 |
| ఈతరం కోడలు | -36 |
| లాఫింగ్‌పిల్ | -37 |
| సైలెంట్ స్మైల్ | -37 |
| రాజాధిరాజరాజమార్తాండ | -40 |
| మిస్టర్ కాక్ | -41 |
| ఫ్యూచర్ పంచ్ | -48 |
| కింకారావం | -49 |
| అదన్నమాట | -49 |
| ది బెస్ట్ కార్టూన్ ఆఫ్ ది మంత్ | -52 |


**కథలకు బొమ్మలు-**
దయాకర్, కృష్ణ, వెంకట్, చైతన్య,
ఎస్.కుమార్.

**ఈ సంచికలో కార్టూనిస్ట్‌లు**


- ✦ జయదేవ్
- ✦ ఉత్తమ్
- ✦ సుభాని
- ✦ సరసి
- ✦ బాచి
- ✦ బన్ను
- ✦ రామశర్మ
- ✦ దయాకర్
- ✦ రామ్‌శేషు
- ✦ నాగిశెట్టి
- ✦ నాగ్రాజ్
- ✦ కృష్ణ
- ✦ సాయికృష్ణ
- ✦ హరగోపాల్
- ✦ కామేష్
- ✦ ఆదినారాయణరావు
- ✦ చక్రవర్తి
- ✦ సత్య
- ✦ హేమంత్
- ✦ ఆనంద్ గుడి
- ✦ దాస్
- ✦ కందికట్ల
- ✦ జైదాస్
- ✦ జకీర్
- ✦ రాంమోహన్
- ✦ జె.ఎస్.వి.
- ✦ టి.ఆర్.బాబు

**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.


**సినీ టూన్**




BANNU



# రాజ'కీ'యం



-సుభాని














## ముఖ్య గమనిక




ప్రతి యేడు మే,20న ప్రతిష్ఠాత్మకంగా, సంబరంగా జరుగుతున్న తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం, 'కరోనా' కారణంగా ఈ సంవత్సరం మా ఆత్మీయులు, ఈ పండుగకు అండదండలు అందిస్తున్న మహానుభావులు, ప్రముఖ కార్టూనిస్టులు, బహుమతి గ్రహీతలు... వీరందర్ని సంప్రదించి, వాయిదా వేయడం మంచిదన్న అభిప్రాయాన్ని పరిగణించి ఈ సభ ఆగష్టులో నిర్వహించదానికి సన్నహాలు చేస్తున్నాం. ఎప్పుడన్నది హాస్యానందం పత్రికలో... బహుమతి గ్రహీతలకు వ్యక్తిగతంగా తెలియజేస్తాం!




✦ **ఆర్.మనోజ్ఞ,హైదరాబాద్**

**మే**, హాస్యానందంపూర్తి కామిక్‌తో అలరించింది. నేను రెగ్యులర్‌గా గో తెలుగు.కామ్ పాఠకురాల్ని. ఏప్రిల్ సంచిక చూసి పత్రిక చాలా బాగుంది అని ఫీడ్‌బ్యాక్ ఇద్దామని అనుకుంటూనే నెలరోజులు గడిపేసాను. మే సంచిక చూసాక ఇక ఆగలేక మీకు ఈ మెయిల్ పంపుతున్నాను. ఇలా తెలుగు పత్రికల్లో పూర్తి కార్టూన్ కథలతో పత్రిక వెలువడటం ఇదే మొదటిసారి అనుకుంటా. ఇంతమంది తెలుగు కార్టూనిస్టల కార్టూన్లను ఒక పత్రికలో చూడటం చాలా ఆనందమనిపించింది.

✦ **జి.వి.రాఘవ,అనంతపురం**

**వాట్సాప్**లో మే హాస్యానందం చూసాను. పత్రిక చాలా బాగుంది. పూర్తి కామిక్‌తో ఒక పత్రిక వెలువరించటం నిజంగా గ్రేట్! వైవిధ్యమైన ఇతివృత్తాలతో ప్రముఖ కార్టూనిస్టులందరూ పాల్గొన్న ఈ సంచిక దాచుకోవలసిన పత్రిక.




✦ **ఆర్.మనోహర్, బెంగళూరు**

**మే**, హాస్యానందం తెలుగుకార్టూనిస్టుల ప్రత్యేక సంచికగా విడుదలై తెలుగు పత్రిక రంగంలో గుర్తుపెట్టుకోవలసిన సంచికగా రూపొందింది. మేము ఆన్‌లైన్లో పత్రిక చదివాము. కాకపోతే ఈనెల మాకు పుస్తకం రాలేదన్న వెలితి మాత్రం వెలితిగానే ఉంది. దయచేసి ఈ పుస్తకం రెండు నెలలు ఆలస్యమయినా ప్రచురించ ప్రార్థన. హాస్యప్రియుల అభిమాన పత్రిక హాస్యానందం చేసిన ఈ గొప్ప ప్రయోగం 'సాక్షం'గా మా వద్ద ఉండాలి!

✦ **ఎమ్.కావ్యశ్రీ, యు.ఎస్.ఎ.**


**లాక్**డౌన్ పుణ్యమా అని ఆన్‌లైన్లో హాస్యానందం పత్రిక చూడటం జరిగింది. తెలుగులో ఇంత మంచి పత్రిక రావటం నిజంగా గ్రేట్... అదికూడా 18 సంవత్సరాలుగా! ఈ సంచికలో ప్రచురించిన కామిక్‌లు చూసాక ఆశ్చర్యమేసింది. ఇంతమంది కార్టూనిస్టులు అభిమానిస్తున్న ఈ పత్రిక ఎంత గొప్పదో అని! పాత సంచికలు కూడా ఆన్‌లైన్లో చూడటం జరిగింది. ఎలాంటి అభ్యంతరకరమైన హాస్యం లేకుండా నీట్‌గా ఉంటే కామెడీతో వెలువడుతున్న ఈ పత్రిక్కి నా మనఃపూర్వక అభినందనలు.

✦ **సి.హెచ్.శ్రీనివాసరావు, నవీముంబై**


**హా**స్యానందం మే సంచిక మా ఇంటిల్లీపాదిని అలరించింది. ముఖ్యంగా మా పిల్లలు చాలా బాగా ఎంజాయ్ చేశారు. అన్ని కథలు డిఫరెంట్ సబ్జెక్టలతో ఉండి చాలా బాగున్నాయి. ఈ మీ ప్రయత్నం గొప్ప ప్రయత్నం. ఇలాంటి ఆలోచనలే అందరికంటే హాస్యానందాన్ని డిఫరెంట్‌గా ఉంచుతుంది. ఈ నెల తెలుగు కార్టూనిస్టల దినోత్సవం సందర్భంగా ఈ నెలలో పుట్టిన కార్టూనిస్టల కోసం శంకర్‌గారి రేఖాశీస్సులు శీర్షిక బాగుంది.

✦ **కె.వి.మహిమ, హైదరాబాద్**

**హా**స్యానందం– తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సందర్భంగా వెలువరించిన కామిక్ ప్రత్యేక సంచిక అద్భుతంగా ఉంది. నిజంగా అద్భుతం అన్న మాట చాలా చిన్నది. కంగ్రాట్యులేషన్స్!



# బుజ్జి హనుమా!


అమ్మ- అని చాలా బాగా
రాశావు హను!
ఆవు- బొమ్మ కూడా వేశావే...!
ఈగ! ...బాగానే రాస్తున్నావు...
ఏదీ ఒకసారి చదువు!
రాయటం నేర్పించారు...
ఇంకా చదవడం నేర్పించలేదు!

# Shankar గారి రేఖాశీస్సులు

Happy Birthday



బాబు-జూన్,1



శంబంగి-జూన్,1



సుధాకర్-జూన్,1



కళ్యాణం శ్రీనివాస్-జూన్,2



తోపల్లి ఆనంద్-జూన్,4




అంబటి చంటి బాబు-జూన్,4



గోపి -జూన్,6



ఆనంద్ శ్రీరామ్‌శెట్టి-జూన్,6




కందికట్ల-జూన్,8

Happy Birthday



నూకాపతి-జూన్,8



గంగాధర్-జూన్,12



రాకేష్-జూన్,12




సురేంద్ర-జూన్,15




శాబా-జూన్,15



బి.వి.ఎస్. -జూన్,18



శ్రీధర -జూన్,25



ఈదూరి-జూన్,28




కామేష్-జూన్,29

'జూన్' లో పుట్టిన కార్టూనిస్ట్ మిత్రులందరికీ **జన్మదిన శుభాకాంక్షలు. -హాస్యానందం**

(అక్షజ్ఞవారి 'మన కార్టూనిస్టుల రూపురేఖలు' సౌజన్యంతో)

## ది బెస్ట్ కార్టూన్ ఆఫ్ ది మంత్ !

**ప్రోత్సాహక బహుమతి: రూ.1000/-**



మంచి కార్టూన్‌కి బహుమతి
ఇవ్వాలనే సరదాతో
**కార్టూన్ ఇష్టులు**
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన
కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి**
**రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.

ఈ నెల బెస్ట్ కార్టూనిస్ట్- **జయదేవ్**

కార్టూన్ 52 వ పేజీలో

కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన
**శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం...**
కార్టూన్ కళని ఆరాధిస్తున్న
కార్టూనిస్ట్‌లకు
**వాగ్దేవి పురస్కారం!**
ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి
**1000 రూపాయలు**
**మరియు ప్రశంసాపత్రం**
**శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు**
అందజేస్తున్నారు.




ఈ నెల పురస్కార గ్రహీత **-రామ్‌శేషు**








కంచనపల్లి ద్వారకానాథ్, 9985295605

స్పర్శ కంటే మాట గొప్పది
మాటకంటే నవ్వు గొప్పది
నవ్వుతూ మంచి మాటపలికితే ఊరు మనది అవుతుంది
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥59॥

తన నవ్వే తనకు మిత్రుడు
తన నవ్వే తనకు ఆరోగ్యము
తన సంతోషమే తన స్వర్గము
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥60॥

పెద్దలతో మాటలాడేటపుడు చిరునవ్వు
పిల్లలతో మాటలాడేటపుడు ప్రేమనవ్వు
ఆలుమగల మాటల్లో సరసమైన నవ్వులోనే విలువరా
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥61॥

జనన మరణము సహజము
కాలమన్నది కరిగిపోవుట సహజము
హాస్యము లేని జీవితమువ్యర్థము
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥62॥

నవ్వు నయనములు కలవాడు
హాస్యరసము పై చల్లెడి వాడు
నవ్వు రాజిల్లుమోము వాడే ఆత్మానందం పొందువాడు
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥63॥




కార్టూనిస్ట్ శ్రీ జె.ఎస్.ఆర్. **(జె. శ్రీరామచంద్రమూర్తి గారు)**
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం **కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలని**
**ప్రతినెలా 500 రూపాయలు బహుమతిగా ఇస్తున్నారు.**

హాస్యానందంకు ఈనెల వచ్చిన
కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి
ఈ బహుమతి ఇవ్వబడుతుంది.

ఈనెల బహుమతి పొందిన కార్టూన్





గరళనాడు ← వహ్వారాష్ట్ర
గరళనాడు → వహ్వారాష్ట్ర
డేయ్.. ఆరంభే మాలు..!
మీ వూళ్లో పనుల్లేవా ...బైటూరి కెందుకు ఈ వలస ప్రయాణం
మా వూళ్లో పనులు లేవని ఎవరన్నారు.. ..దండిగా వున్నాయి!
మరైతే మీ వూళ్లోనే పనులు చేసుకుంటూ.. ..బతకొచ్చుగా?
బైటూళ్లలో జీతాలెక్కువే బాస్!
మరి బైటూరోళ్లు మీ వూరెందు కొచ్చినట్టూ..?
జీతం ఎక్కువ అన్నాను కదా...?
అంటే మీ వూళ్లో బైటూళ్లో జీతాలు ఎక్కువే నన్నమాట
అంతేగా?
ఇలా ఎవరూళ్లలో వాళ్ల పనులు చేస్తే బావొచ్చుగా... ఈ ..వలసలెందుకూ?
పొరుగింటి పుల్ల కూర రుచి..... పెద్దాయనా...!
Jayadev



# సుందరి-సుబ్బారావు

(వీళ్ళ పెళ్ళైంది!)

## మల్లాది వెంకటకృష్ణమూర్తి

ఇందులో జరిగిన కథ ఉండదు... అంతా జరుగుతున్న కథనే!..
కాబట్టి ఇక్కడ్నుంచే మళ్ళీ చదవటం మొదలెట్టేయండి!

సుబ్రావ్ తన కొడుక్కి పెళ్ళి రోజు చేసిన హితోపదేశం ఇది-

"పెళ్ళైన ప్రతీ మగాడు ఇష్టపడే రోజులు ఫిబ్రవరి 30, 31 తారీకులు. ఎందుకంటే ఆ తారీకుల్లో అతనికి భార్య ఉండదు."

ఢిల్లీరావ్ పెళ్ళి రోజు పురోహితుడు ఈ కథని చెప్పాడు-

"నాయనా! పెళ్ళైన ప్రతీ వారికి ఈ కథని చెప్పమని మా గురువు ఆజ్ఞ. ఓ రోజు నా గురువు నాతో చెప్పాడు.

"గులాబీ తోటకి వెళ్ళి అన్నిటికన్నా అతి పొడవైన గులాబీ మొక్కని కోసుకురా. ఐతే నువ్వు ఓసారి నడిచిన దారిలో వెనక్కి తిరక్కూడదన్నది నియమం."

నేను తోటలోకి వెళ్ళి కొద్ది సేపటికి ఖాళీ చేతులతో తిరిగి వచ్చాను.

"గులాబీ ఏదీ?" మా గురువు నవ్వుతూ అడిగాడు.

"నేను లోపలకి వెళ్ళగానే పొడవైన మొక్కని చూసాను. కాని ఇంకా పొడవైన మొక్క కోసం లోపలకి వెళ్ళాను. లోపల అన్నీ పొట్టి చెట్లే కనిపించడంతో ఉత్త చేతులతో వచ్చాను." వివరించాను.

"అది ప్రేమ." గురువు చెప్పాడు.

మర్నాడు గురువు నన్ను పిలిచి చెప్పాడు.

"ఇవాళ నువ్వు పొద్దుతిరుగుడు పూల తోటలోకి వెళ్ళి అతి అందమైన పువ్వు గల మొక్కని తీసుకురా. ఓసారి ఓ మొక్కని పెరికాక ఇంకోటి పెరకకూడదన్నది నియమం."

నేను ఆ తోటలోకి వెళ్ళి త్వరలో ఓ మొక్కతో తిరిగి వచ్చాను.

"ఇది అన్నిటికన్నా అందమైన పువ్వు గల మొక్కా?" మా గురువు అడిగాడు.

"కాదు గురువా! నా పాత అనుభవంతో నేను ఈ సారి అందంగా కనిపించిన మొదటి మొక్కని పెరికాను. తిరిగి వస్తూంటే ఇంకా అందమైన పువ్వు గల మొక్క కనిపించింది. నియమం ప్రకారం దాన్ని కోయకూడదు కాబట్టి ఈ మొక్కతోనే తిరిగి వచ్చాను." వివరించాను.

"అది పెళ్ళి." మా గురువు వివరించాడు."

**ఢిల్లీరావ్** పెళ్ళయ్యాక ఓ రోజు అతను ఓ పేంట్‌కి బొత్తాంని కుట్టడం చూసిన సుబ్రావ్ కోపంగా చెప్పాడు.

"నీకు పెళ్ళైందిగా. నీ పేంట్ బొత్తాంని కుట్టమని మీ ఆవిడని అడగచ్చుగా?"

"ఇది మా ఆవిడ పేంట్ నాన్నా." ఢిల్లీరావ్ చెప్పాడు.

**ఢిల్లీరావ్,** అతని భార్య ఐదు నెలలు ఆలస్యంగా హనీమూన్‌కి వెళ్ళారు. ముందు రోజు ఢిల్లీరావ్ తన భార్యని అడిగాడు.

"మీ చుట్టాన్ని ఏం చేద్దాం? ఆవిడ ఒక్కతే ఇంట్లో ఉండగలదా?"

"మా చుట్టమా? ఇంతకాలం ఆవిడ మీ చుట్టం అనుకున్నాను." ఆమె చెప్పింది.

**"ఏం** చేస్తున్నావ్?" సుందరి ఢిల్లీరావ్‌ని ఫోన్‌లో అడిగింది.

"అక్వా-థెర్మల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ సెరామిక్స్, అల్యూమినియం అండ్ స్టీల్ అండర్ ఫోర్స్‌డ్ ఎన్విరాన్‌మెంట్." ఢిల్లీరావ్ గిన్నెలు తోముతూ జవాబు చెప్పాడు.

**ఢిల్లీరావ్** ఓ కొత్త ఏప్‌ని తన ఐఫోన్ 7లో వేసుకున్నాడు. దాని పేరు ఫియర్. వైఫ్ అనగానే అది అన్ని వెబ్‌సైట్లని మూసేస్తుంది. అన్ని ఆటలని మూసేసి, అన్ని ఛాట్స్ హిస్టరీని దాచేస్తుంది. ఇంకా అందమైన ఫీచర్ ఏమిటంటే భార్య ఫొటోని వాల్ పేపర్‌గా అమరుస్తుంది.

**ఢిల్లీరావ్** పెళ్ళయ్యాక అతని చెల్లెలు లోలకానికి పెళ్ళి చూపులు జరిగాయి.

పెళ్ళి కూతురు నచ్చిందని అక్కడికి అక్కడే పెళ్ళికొడుకు చెప్పాడు. మర్నాడు వాళ్ళు ఓ కాఫీ షాప్‌లో కలుసుకున్నారు. ఆమెని అతను అసలు గుర్తు పట్టలేదు. పట్టాక టేబిల్ ముందు నించి లేచి నిలబడి చెప్పాడు.

"నువ్వు నాకు నచ్చలేదు."

లోలకం ఈ సారి మేకప్‌లో రాలేదు!

**వాట్స్‌యాప్‌కి**, ఫేస్‌బుక్‌కి భార్యాభర్తల మధ్య గల సందేశాల్లో తేడా ఏమిటి?

**వాట్స్‌యాప్...**

భార్య: ఏమిటి  ఇంకా రాలేదు? ఎంత సేపట్నించి మీ కోసం ఎదురు చూస్తున్నానో తెలుసా? ఇంటికి ఎప్పుడు తగలడతారు?

భర్త : వచ్చినప్పుడు వస్తాను.

**ఫేస్‌బుక్...**

భార్య : మీరు నా బంగారు కొండ. ఇంకా రాలేదే? ఏదో అర్జెంట్ పనుంటే తప్ప రారని తెలుసు. ఎప్పుడు వస్తారు?

భర్త : అవును. నీకు దూరంగా ఉండకూడదని ఈ పనిని రెండు రోజుల నించి నేను వాయిదా వేస్తున్నాను. వెంటనే వచ్చేస్తున్నాను.

దీనికి 75% లైక్స్ వచ్చాయి. అత్తగారు, ఆడపడుచులు కూడా లైక్ పెట్టారు!

**ఆఖరి సంవత్సరం**

**రేడియాలజీ** డిపార్ట్‌మెంట్‌కి వచ్చిన గంటమ్మ రిపోర్ట్‌లని చూసి డాక్టర్ అడిగాడు.


"మీ బాధ ఇప్పుడు సరిగ్గా ఎక్కడ ఉంది?"

"బయట. ఆయన బయట వేచి ఉన్నారు." గంటమ్మ చెప్పింది.

**సుందరి** తల్లి గంటమ్మ మరణించాక స్మశానంలో చితి మీద దేహాన్ని కాల్చేసారు. ఇంతలో అకస్మాత్తుగా ఆకాశంలో ఉరుములు, పిడుగులు మొదలయ్యాయి.

"మా ఆవిడ పైకి చేరుకున్నట్లుంది." సుబ్రావ్ మామగారు భలేరావు చెప్పాడు.






**సుబ్రావ్** కోర్ట్ కేస్‌లో గెలుస్తాడో లేదో తెలుసుకోడానికి సుందరి ఓ నాడీ జ్యోతిష్యుడి దగ్గరికి వెళ్ళింది.

అప్పటికే ఉన్న ఒకామె ఆకుని పరిశీలించిన జ్యోతిష్యుడు చెప్పాడు.

"జాగ్రత్త! మీ వారు ఆర్నెల్లలోగా దారుణ హత్యకి గురవబోతున్నారు."

ఆమె మొహం వెంటనే పాలిపోయింది. వణికే కంఠంతో ప్రశ్నించింది.

"నన్ను నిర్దోషిగా వదులుతారేమో చూసి చెప్పండి."

**ఓ** క్లైంట్ తాళపత్రాన్ని తీసి దాన్లోది నాడీ జ్యోతిష్యుడు చదివాడు.

ఈ జాతకుడి తెలివి తేటల మీద ఊహాశక్తి పొందిన విజయం ద్వితీయ వివాహం.

అదృష్టం మీద ఆశ పొందిన విజయం తృతీయ వివాహం.

మూర్ఖత్వం మీద విజయం పొందిన విజయం నాలుగో వివాహం.

**"నా** వయసు 58. ఐనా నేను మీ మిత్రుల్లో ఒకరికి ఆకర్షణీయంగా కనిపిస్తున్నాను తెలుసా?" సుందరి ఆనందంగా అడిగింది.

"ఉస్మాన్ భాయ్ అయి ఉంటాడు." వెంటనే సుబ్రావ్ చెప్పాడు.

"అవును. మీకెలా తెలుసు?" సుందరి ఆశ్చర్యంగా అడిగింది.

"వాడు బుద్ధి నాకు తెలీదా? వాడు స్క్రేప్ డీలర్." సుబ్రావ్ జవాబు చెప్పాడు.

**సుబ్రావ్‌కి** ఆ ఉదయం ఆఫీస్‌కి సుందరి నించి ఫోన్ వచ్చింది.

"ఇవాళ తారీకు ఎంత?" అడిగింది.

"ఫిబ్రవరి ఇరవై ఒకటి. ఏం?" అడిగాడు.

బదులు చెప్పకుండా ఆమె ఫోన్ పెట్టేసింది. సాయంత్రం బేంక్ నించి ఇంటికి తిరిగి వెళ్ళే సుబ్రావ్‌కి గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి.

ఆ రోజు ఏమిటి? తమ మేరేజ్ ఏనివర్సరీనా? సుందరి పుట్టినరోజా? లేక పిల్లల పుట్టిన రోజా? ఆ రోజు తను ఏమైనా చేస్తానని మాట ఇచ్చాడా? అతనికి జవాబు దొరకలేదు.

ఇంటికి చేరుకున్నాక ఢిల్లీరావ్‌ని అడిగాడు.

"అమ్మ ఎలా ఉంది? ఇంట్లో తుఫాన్లు, సునామీల లక్షణాలు ఉన్నాయా?"


"లేవు నాన్నా. ఏం?" ఢిల్లీరావ్ అడిగాడు.




## కరోన పంచ్

*(చేయి కడుక్కొని మరీ చదవండి)*

**కరోనా... క అంటే ఎందుకు? రోనా అంటే ఏడుపు. ఎందుకు ఏడుపు, జీవితం అశాశ్వతం అంటోంది కరోన.**






జరిగింది వివరిస్తే ఢిల్లీరావ్ చెప్పాడు.

"అదా! అమ్మకి కేలండర్ కనపడక తారీకు తెలుసుకోడానికి నీకు ఫోన్ చేసింది."

**"చిన్నప్పుడు** కప్పలని రాళ్ళతో కొడుతూంటే కొట్టకురా మూగ పెళ్ళాం వస్తుంది' అనేవారు. ఇప్పుడు అనిపిస్తోంది, వాటిని రాళ్ళతో కొట్టి ఉంటే బావుండేదని." నిట్టూర్చాడు సుబ్రావ్.

**సుబ్రావ్** మిత్రుడు కురంగేశ్వర్ ఏభయ్యవ వెడ్డింగ్ ఏనివర్సరీని ఓ మఠంలో జరుపు కుంటూ అందర్నీ పిలిచాడు.

ఆ రోజు ఆ మఠాధిపతి అతన్ని భక్తుల సమూహానికి పరిచయం చేస్తూ చెప్పాడు.

"ఈయన మనకి జీవించి ఉన్న ఉదాహరణ. ఇన్నేళ్ళు తన భార్యని నిర్లక్ష్యం చేయకుండా కాపురం చేసాడు. ఇతను చెప్పే వివేకవంతమైన మాటలని విందాం."

వెంటనే కురంగేశ్వర్ మఠాధిపతికి, ఆ సమూహానికి నమస్కరించి చెప్పాడు.

"నా భార్యని గౌరవంగా చూస్తాను. ఆమె కోసం డబ్బు ఖర్చు చేస్తాను. ప్రత్యేక సందర్భాల్లో విదేశాలకి కూడా తీసుకెళ్తాంటాను."

"మీ సిల్వర్ వెడ్డింగ్ ఏనివర్సరీకి ఎక్కడికి తీసుకెళ్ళారు?"

"చైనాలోని బీజింగ్‌కి."

"ఎంతటి ఉదారహృదయం గల వాడు మన కురంగేశ్వర్! గోల్డెన్ వెడ్డింగ్ ఏనివర్సరీకి మీ ఆవిడ ప్రయాణపు ఏర్పాట్లు గురించి కూడా చెప్పండి." మఠాధిపతి ఆసక్తిగా ప్రశ్నించాడు.


"తప్పకుండా. బీజింగ్‌కి వెళ్ళి తిరిగి ఆవిడని తీసుకువస్తున్నాను." కురంగేశ్వర్ చెప్పాడు.

**నవంబర్** 2016లో 500, 1000 రూపాయిల నోట్లని రద్దు చేసినప్పుడు సుబ్బారావుకి అతని ఆడిటర్ ఫోన్ చేసి చెప్పాడు.

"ఎవరి ఎకౌంట్‌లో నైనా ఐదు లక్షలు మించి డిపాజిట్ చేస్తే అది బ్లాక్‌మనీ అవుతుంది. కాబట్టి ఇన్‌కంటేక్స్ వాళ్ళు పోలీసులకి ఫిర్యాదు చేసి అరెస్ట్ చేయించచ్చు. జాగ్రత్తగా ఉండండి."

మర్నాడు సుబ్రావ్ బేంక్‌లో తన భార్య అకౌంట్‌లో డబ్బు డిపాజిట్ చేసేప్పుడు అనుమానం వచ్చి ఆడిటర్‌కి ఫోన్ చేసి అడిగాడు.

"నిన్న ఎంతన్నారు? మా ఆవిడ్ని అరెస్ట్ చేయడానికి ఐదు లక్షలు సరిపోతాయా?" **(సశేషం)**







*(చేయి కడుక్కొని మరీ చదవండి)*

**తుమ్మితే భయపడే ప్రాణానికి**
**ఈగోలు, గొడవలు...**
**అవసరమటోయ్?!!**
**–కరోనాసురుడి ఉవాచ!**



# పేద్ద రచయిత గారి ఇంటర్వ్యూ

గంగాధర్ వడ్లమన్నాటి, 9908445969

**టిఫిన్ చేస్తూనే వాచీ చూసుకుని, "ఇవాళ పేద్ద రచయిత చిల్లిగవ్వగారితో ఇంటర్వ్యూ ఉంది మా ఎఫ్.యం రేడియోలో. ఈ కార్యక్రమం కోసం ఎంతమంది వర్ధమాన రచయితలు ప్రశ్నలు పంపించారో తెలుసా? వాటిలోని కొన్ని ఎన్నిక చేసి తెల్లకాగితం మీద రాసుకున్నాను..." అని, ఖళ్...ఖళ్.. అని దగ్గి, తర్వాత గట, గటా నీళ్ళు తాగేసి "అమ్మో! టైం అయిపోయింది!" అని భార్యతో అనేసి, లంచ్ బాక్స్ తీసుకుని బయటికి పరుగు తీసాడు.**

**"ఏవండీ! లంచ్‌బాక్స్ మార్చేసారు. ఆ బాక్సు, పక్కింటావిడ ఇచ్చిన బీరకాయ పచ్చడి..." అని ఆమె చెప్తుండగానే బైక్‌పై రైౖ అంటూ వెళ్ళిపోయాడు.**

మధు, ఎఫ్.యం రేడియో సౌండ్ ప్రూఫ్ రూంలో అడుగుపెట్టేప్పటికే రచయిత చిల్లిగవ్వ గారు కూర్చుని ఉన్నారు.

ఆయన్ని చూస్తూనే కాస్త వంగి, "నమస్కారం సార్! మీరు మా అరసున్నా పాయింట్ ఆరున్నర, ఆవదం రేడియోస్టేషన్‌కి రావడం మాకు అంతులేని సంతోషం కలిగిస్తోంది సార్!" అంటూ పళ్ళికిలించాడు.

"మంచిది! మొదలు పెడదామా?" అన్నాడాయన చిన్న నవ్వుతో.

"అలాగే సార్! ఇది లైవ్ ప్రోగ్రాం. ఇదివరకే కొందరు వర్ధమాన రచయితలు ప్రశ్నలు పంపారు. అవి ఈ కాగితంపై రాసుకున్నాను. ఇవే మిమ్మల్ని అడుగుతాను సార్!" మరోసారి పళ్ళికిలించాడు.

"బావుందయ్యా కొత్తగా! పాఠకులకి బదులు రచయితలు.కానివ్వు!!" చెప్పాడాయన.

"జక్కన్న పాలెం నుండి బక్కన్న ప్రశ్న- నేను ప్రయత్నిస్తున్నాను. నేను క్రమం తప్పకుండా ఏదోటి రాస్తుంటాను. కానీ నా దురద మాత్రం తీరడం లేదు. నేను సరిగా రాయడం లేదా?... లేక రాస్తున్నది అంత ఎఫెక్టివ్‌గా లేదా?!..."

"బావుంది మీ ప్రశ్న! సాహిత్యం కూడా ఓ రకమైన దురదే. ఎంత రాసినా తృప్తి తీరదు. మీరు రాసేది రాయండి. ఇంకా మెరుగ్గా రాసే ప్రయత్నం చేయండి. ఇంకొకరి కథలతో పోలిక వద్దు. మీకు వచ్చిందీ, మనసుకి నచ్చిందీ మీ దృక్కోణంలో రాయండి. తప్పక పాఠకులు ఆదరిస్తారు. దాంతో మీ బాధ తీరవచ్చు."

"పాపన్న పల్లెనుండి పుణ్యవతిగారి ప్రశ్న- నేను ఇదివరలో కథలూ, పుస్తకాలూ, నవలలూ, పకోడీల్లా నవిలేసేదాన్ని. ఇది వరకట్లో వాకిట్లో కూర్చుని రాతియుగంలో రాతిరప్పారావు రాసిన, రాతిరంపం మీద దూదిపింజె అనే నవల అలవోకగా చదివేసాను... అలాగే వందసంవత్సరాల క్రితం మబ్బు జగ్గారావ్ రాసిన పులుపెక్కిన వలపు, మనసు బలిసింది, విరిగిన అప్పడం, గుగ్గిళ్ళ వాన, చెంబుతో ప్రయాణం లాంటి కథలు నాకు ఎంతో ఇష్టం. కానీ ఇప్పుడు పుస్తకం పట్టుకుంటే తలనెప్పి వచ్చేస్తోంది. ఏకాగ్రత కుదరడం లేదు.మార్గం చెప్పండి. ఎందుకంటే నేనింకా చాలా చదవాలి. గంపెడు పుస్తకాలు చదివి రచయిత్రి,



## కరోన పంచ్

*(చేయి కడుక్కొని మరీ చదవండి)*

**కరోనా యోగ:**

**లాక్ డౌన్‌లో మొగుడు మౌనంగా ఉంటే అది యోగ!**

**పెళ్ళాం సైలెంట్‌గా ఉంటే అది యోగం!!**

**ఇద్దరు సైలెంట్‌గా ఉంటే అమోఘం!!!**




కాదు... కాదు... పే.....ద్ద రచయిత్రిని అయి పోతాను. చదవని వారు రచయిత కాలేరు అని మా సందు చివర ఉండే బొంగరం రంగా రావ్‌గారు చెప్పారు."

"చూడమ్మా! పుణ్యవతీ... పుస్తకాలు చద వడం మంచిదే. అలా అని తేగలు తిన్నట్టు తెగ చదివేస్తే రచయిత్రివి కాలేవు. ఒక కథ, గొప్ప కథగా ఎలా మలచబడిందీ... అనేది గ్రహించగలగాలి. పాఠకురాలిగా కాక రచ యిత దృక్కోణం నుండి కథని చదివే ప్రయత్నం చేస్తే నీకు శైలి, శిల్పం వగైరా లాంటివి, ఆ రచయిత తీసుకున్న జాగ్రత్తలూ, అన్నీ బోధపడ తాయి. అయినా ప్రస్తుత సమాజం కంటే గొప్ప కథా వస్తువులు ఎక్కడ దొరుకుతాయి నీ బొంద.

సాగదు... ఇలాంటివి దాపురించినప్పుడు కంగారు పడిపోయి జుత్తు పీక్కోకూడదు... మనకి ఎదురైన సంఘటనలూ, మనుషులూ, వారి సమస్యలూ గుర్తుకు తెచ్చుకోవాలి. అవి వారు అధిగమిస్తే ఎలా అధికమించారూ, అవి మన కథకి అతుకుతాయో లేదో ఆలోచించాలి. అలా ఈ సమస్యని కొంత వరకూ అధిగమించ వచ్చు. అపుడు చేయి ఆగిపోకుండా సాఫీగా సాగిపోతుంది."

"కుప్పం నుండి అప్పారావు ప్రశ్న– నాకు గొప్పకోసం, మెప్పుకోసం, ఇంకొకరి చెప్పుల్లో కాలేసే అలవాటుంది. ఇంకొకరిని అనుసరిం చడం, అనుకరించడం చేస్తుంటాను... ఇలా చేస్తే అంతా నన్ను గొప్పగా మెచ్చుకుంటారని ఆశ. ఇది నాకు నష్టం చేస్తుందా? దీని వలన నాకు భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయా?"

"దీనిని ఫాల్స్‌ప్రెస్టేజ్ అనవచ్చు. అయితే ఎవరినో మెప్పించడానికో, మన గొప్పకోసమో కథలు వ్రాయకూడదు. దానికోసం బరువైన బండల్లాంటి కథాంశాలు నెత్తికెత్తుకోకూడదు. ఒక్కోసారి బొప్పికట్టవచ్చు. నువ్వు ఎలాంటి




గొప్ప కథలు– నీతో ఓ గొప్ప కథ రాయించలేవు. కథలెలా వ్రాస్తారో తెలుసుకుని తర్వాత ప్రయత్నం ప్రారంభించు. కొత్తల్లోనే కొత్తావకాయ కథలొద్దు. మూతి మండిపోతుంది!"


"బందరు నుండి సుందరి ప్రశ్న– ఇది వరకు నా చేయి చాలా చురుగ్గా ఉండేది... ఇప్పుడు ఆ చురుకు లేదు... ఎవరో ఆపుతున్నట్టుగా నా చేయి ఆగిపోతోంది. నా చేయి చురుగ్గా కదలాలి. సలహా చెప్పగలరు!"

"దీనిని రైటర్స్ బ్లాక్ అని కూడా అంటారు. ముందుగా కథంతా అనుకుని రాస్తే ఈ ఇబ్బంది రాదు. చుక్కలు లేకుండా ముగ్గేయడం ఎలా ఉంటుందో, ముందుగా మొత్తం కథ కానీ, ముగింపు కానీ అనుకోకుండా కథ మొదలు పెట్టినా ఇలానే చేయి ఆగిపోతుంది.

**కరోన పంచ్**

*(చేయి కడుక్కొని మరీ చదవండి)*

**కరోనా మేడిన్ చైనా!**
**చైనా ప్రొడక్ట్స్ ఎక్కువ రోజులుండవు... సో... ఖంగారొద్దు!**




కథలు ఇష్టపడతావో అలాంటి కథలే వ్రాస్తే కొంత పట్టుంటుంది. ఫలానా వారిని చూసి వాత పెట్టుకుంటే వాతం వచ్చి వాకౌట్ అయి పోతావ్. ఓ కథ నుండి చిన్న మొత్తం దొంగి లించి వ్రాసినా అది కక్కిన కూటికి ఆశ పడ్డం తో సమానమే. కనుక అనుకరణలు, అనుసర ణలు వద్దు!" పళ్ళుకొరికేసాడాయన.

"పత్తిపాడు నుండి సత్తిబాబుగారి ప్రశ్న- నాకు మలుపులు అంటే చాలా భయం. మలు పులు దగ్గర ఆగిపోయి కొంత సేపు తరువాత కొనసాగుతాను. పరిష్కారం చెప్పగలరు."

"మలుపులు లేకపోతే కథలో అందం ఉండదు. కాస్త మందంగా అనిపిస్తుంది కూడా. అలా అని తిప్పలుపడిపోయి మలుపులు తిప్పా లని తిప్పకూడదు. కథ చప్పబడిపోతుంది. సహజంగా ఉండాలి... ఎక్కువ మలుపులు తిప్పితే గొప్ప అనుకోకూడదు. ఉన్నట్టుండి పాత్రలని చంపడం, చచ్చే పాత్రలని బ్రతికించి పాఠకులని చంపడం చేయకూడదు. కనుక సహజంగా మలుపు తిప్పండి. భయం రాను రాను పోతుంది." చెప్పాడాయన.

"కార్యక్రమంలో చివరి ప్రశ్న- నా ఎదుగు దలలో లోపం ఉందని అనిపిస్తోంది... నేను వేగంగా ఎదగాలంటే ఏం చేయాలి అని నల్ల కాలువ గ్రామం నుండి ఎర్రబాబుగారు అడుగు తున్నారు."

"ఈ రంగంలో వేగంగా ఎదగడం కాదు. గొప్పగా ఎదగాలి. విలువలతో ఎదగాలి... అందులో వేగం ఉంటే మరీ మంచిది. అయినా వేగంగా ఎదగడం, ఎదగకపోవడం మన చేతుల్లో ఉండదు. అలా మరీ వేగంగా ఎద గడం కూడా సహజంగా కుదరదు. కొందరు డబ్బున్న రచయితలు కొంత డబ్బు వెదజల్లు తారు. దాంతో వారిని కొందరు వ్యక్తులూ, సంస్థలూ నెత్తికెత్తుకుని వారిని గొప్ప రచయిత లుగా ప్రొజెక్ట్ చేయడానికి చూస్తారు. వారిని సభలకి పిలవడం, వారు వ్రాసిన పుస్తకాలకి అవార్డులు ఎరవేయడం చేస్తారు. ఇలాంటి ఎదుగుదల కన్నా ఒదుగుదలే మిన్న అని నా అభిప్రాయం. ఎదుగుదల సూర్యుడిలా స్వయం ప్రకాశం కలిగి ఉండాలి. చంద్రుడిలా ఎవరి ప్రకాశంలోనో మెరిసిపోవాలనుకోకూడదు!" చెప్పాడాయన.

మధు ఓ క్షణం వాచీ చూసుకుని, చాలా సంతోషం చిల్లిగవ్వగారూ! చాలా విలువైన సమాధానాలు చెప్పి వర్ధమాన రచయితలకు మంచి మార్గనిర్దేశం చేసారు!" చెప్పాడు నమస్కరిస్తూ. ఆయన కూడా ప్రతి నమస్కారం చేసి బయలు దేరాడు.

ఇంతలో మధు ఫోను మోగడంతో, బయ టికి వచ్చి- "చెప్పు లలితా!" అన్నాడు.

"ఏవండీ! మీ తొందర తగలేసినట్టే ఉంది. రచయితని అడగాల్సిన ప్రశ్నల కాగితం వదిలి, రోగుల ప్రశ్నలు అనే కాగితం పట్టుకు పోయారు. ఇప్పుడే ప్రశ్నలు చదివి నిర్ధారించు కున్నాను. వచ్చి పట్టుకు వెళతారా!"

ఆ మాటలు వింటూనే బిక్కచచ్చిపోయాడు. ఓ క్షణం ఆలోచించి, అంటే ఇప్పటిదాకా నేను ఆయన్ని అడిగినవి రోగులు అడిగిన ప్రశ్నలా. దానికి ఆయన అలా అర్థం చేసుకుని ఇలా సమాధానాలు ఇచ్చారా... అని ప్రశ్నలు గుర్తు చేసుకుంటూ... అంటే మొదటి ప్రశ్న దురదలు పోవడానికీ... రెండవ ప్రశ్న తలనెప్పి పోయి ఏకాగ్రత రావడానికీ... మూడవ ప్రశ్న, చేయి సరిగా సాగకపోవడం లేదా పేరలైజ్ అవ్వడం గురించీ... నాల్గవ ప్రశ్న, ఫాల్స్ ప్రెస్టేజ్ పోవ డానికి... ఐదవది కొందరు మలుపులు తిరిగి నప్పుడు పడదు. వాంతులవడం, భయపడటం జరుగుతుంది. దాని కోసం... ఆరవ ప్రశ్న, వేగంగా శారీరకంగా ఎదగడం గురించి. వీటి ని ఆయన అలా అర్థం చేసుకున్నారు కాబట్టి సరిపోయింది. లేదంటే నా ముక్కు బద్దల య్యేది. అనుకుంటూ ఈ విషయం ఎప్పటికీ బయటపడకూడదనుకుంటూ దేవునికి దణ్ణం పెట్టుకున్నాడు మధు.




*(చేయి కడుక్కొని మరీ చదవండి)*


**కరోన అనుభవం:**

**పెళ్ళాలతో గొడవాలొద్దు... ఇంకా రెస్టారెంట్లు తెరవలేదు!**

**అనుబంధ పుస్తకం మీ కోసం**

19 వ పేజీ నుండి 34 వ పేజీ వరకు పేజీలు బయటకు లాగి 34వ పేజీలో గుర్తు పెట్టిన దగ్గర లోపలకు మడత పెట్టండి. మడిచిన దగ్గర పిన్ కొట్టి పైన కట్ చేస్తే, **32 పేజీల ఒక పుస్తకం తయారవుతుంది.** కార్టూన్ల గ్రంథాలయం మీ ఇంట ఏర్పరచుకోండి!

మీకు నవ్వడం ఇష్టం కనుక
హాస్యానందం చదవాలి!!




స్వచ్ఛమైన నవ్వుకి...
అచ్చమైన చిరునామా
హాస్యానందం
తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య పత్రిక

ఒక్కేడాదికి చందా జస్ట్ 300 రుపీస్....
రెండేళ్ళకి ఓన్లీ 500 రుపీస్!



#8-215/4, Near Ramalayam, **YERRABALEM-522 503,**
Amaravathi. Ph: 9849630636.
email:hasyanandam.mag@gmail.com


# SARMA కార్టూన్లు





హాస్యానందం అనుబంధం

# సెల్ఫీ



**పేరు:** పార్నందివేంకటరామశర్మ

**కలంపేరు:** 'శర్మ'

**పుట్టినతేది:** 01-07-1953

**నివాసం:** విశాఖపట్నం

**వృత్తి:** Retired Divisional Engineer in BSNL, Visakhapatnam

**ప్రవృత్తి:** కార్టూనింగ్. 1978 లో తొలికార్టూన్ ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రచురణ తర్వాత, ఆంధ్రప్రదేశ్ క్రోక్విల్ అకాడమి ద్వారా లభించిన ప్రోత్సాహం, సూచనలు, సలహాల ద్వారా కార్టూనింగ్‌లో మెళకువలు నేర్చుకున్నాను.

1978, 1979 సంవత్సరాలలో, సాధనసమితి, హైదరాబాద్ వారి 'వెంకట్‌అవార్డ్స్'లో విశిష్ట & ప్రథమ బహుమతులు, తర్వాత 1986 సంవత్సరం వరకు వారు నిర్వహించిన కార్టూన్ల పోటీల్లో 'విశిష్టకార్టూన్' బహుమతి లభ్యం కావడం నా అదృష్టం.


ఆ తర్వాత నుండి, సుమరు 1995 వరకూ తెలుగులోని దాదాపు అన్ని వార, పక్ష, మాస, ప్రత్యేక పత్రికల్లో, అంతర్జాల పత్రికల్లో ఎక్కువ పేరు పొందిన గోతెలుగ్.కామ్‌లో విరివిగా ఈనాటి వరకూ నా కార్టూన్లు ప్రచురితమయ్యాయి... అవుతున్నాయి.


స్వాతి వారపత్రిక, ఆంధ్రజ్యోతి వారపత్రిక, ఆంధ్రభూమి, జాగృతి వంటి పత్రికలు, తెలుగుతల్లి కనడా వంటి వెబ్ పత్రికలు నిర్వహించిన వివిధ కార్టూన్ల పోటీల్లో బహుమతులు లభించాయి.


ఈనాడు ఆదివారం అనుబంధ పుస్తకంలో నా కార్టూన్లు 2011 నుండీ 2019 వరకు విరివిగా ప్రచురించబడ్డాయి.

ఇవన్నీ ఒక ఎత్తు అయితే, హాస్యానందం మాసపత్రికలో ప్రచురించబడిన నా కార్టూన్లు, కథలు ఒక ఎత్తు. హాస్యానందం మాసపత్రికతో నా అనుబంధం ప్రత్యేకమైనదనే చెప్పాలి. ప్రతీ నెలా నా కార్టూన్లు హాస్యానందంలో ప్రచురించబడడమే కాకుండా, హాస్యానందంతో సంయుక్తంగా కొందరు కార్టూనిస్ట్ మిత్రులు వివిధ సందర్భాల్లో నిర్వహించిన కార్టూన్ పోటీలలో పలుమార్లు బహుమతులు లభించాయి.













ఇంకా విశిష్టంగా, హాస్యానందం, సత్కళాభారతి వారి సౌజన్యంతో 2012 సంవత్సరం నుండి ప్రారంభించి, ప్రతీ ఏటా నిర్వహిస్తున్న తలిశెట్టి అవార్డ్స్, శేఖర్ అవార్డ్స్ వంటి పోటీల్లో 2012 నుండీ 2020 వరకూ ప్రతీ ఏడూ బహుమతి రావడం (రెండు ప్రథమ, ఒక తృతీయ, ఆరు విశిష్ట), 2017 లో శేఖర్ అవార్డ్ రావడం, నేను వ్రాసిన హాస్యకథలు అధికంగా హాస్యానందంలోనే ప్రచురించబడడం, అలా ప్రచురించ బడిన హాస్యకథల్లో మూడుసార్లు బహుమతులు పొందడం ద్వారా నేను కార్టూనిస్ట్‌గానే కాకుండా, రచయితగా కూడా గుర్తించబడ్డాను.

మార్చ్ 2019లో హాస్యానందం మాసపత్రిక పూర్తిగా నా స్పెషల్ (శర్మ కార్టూన్ల) సంచికగా వెలువడింది. ఈ సంచికలో అనుబంధంగా నా కార్టూన్ల పుస్తక మాలిక రావడానికి మళ్ళీ తన వంతు సహకారం, ప్రోత్సాహం అందించిన శ్రీరాము గారికి నా హార్దిక కృతజ్ఞతాభివందనములు.


శ్రీరాముగారు తెలుగు కార్టూనిస్టులని అనేక విధాల ప్రోత్సహిస్తారనడంలో ఈ సంచికే ఒక గొప్ప ఉదాహరణ. ఈ స్ఫూర్తితో నా కార్టూన్ల సంకలనం ఒకటి వీలైనంత త్వరలో వెలువరిచాలనే ఒక తపన, ఉత్సాహం ఇన్నాళ్లూ లేనిది ఇప్పుడు కలుగుతోంది. అది కూడా నెరవేరాలని నా ఆకాంక్ష. ఈ సంచికలో కార్టూన్లు మీరు గతంలో చూసినవే అయినా, మిమ్మల్ని మళ్ళీ అలరిస్తాయని నా విశ్వాసం.


నేనూ కార్టూనిస్టునే అని గర్వంగా చెప్పుకోవడానికి ఒక వేదిక తన హాస్యానందం ద్వారా ఇస్తూ, మళ్ళీ ఈ అనుబంధం లో ఇంకో అవకాశం కల్పించిన రాము గారికి మరొక్కసారి నా కృతజ్ఞతలు, ధన్యవాదాలు.

SARMA

**చిరునామా:**


**SARMA** *Cartoonist*
P.V. Rama Sarma
49-9-14/a, Flat no.102, Patiballa Mansion,
Lalitha Nagar, VISAKHAPATNAM-530016
(email: ramasarma53@gmail.com)
Mobile: 9490244344



ఈ టైంలో నడుంనొప్పేంటండీ!?..
మాబాస్ కలవిప్పలే!..ఇందాకటిదాకా వర్క్ ఫ్రం హోమ్ చేసా!....
SARMA


ఎంత భార్యాభర్తలైతే మాత్రం!? ఆఫీసులోనే మరీ ఇంత సరసాలా!?
సరసమా! పాడా!? సార్! రోజూ ఈ సిస్టమ్స్ ముందు కూర్చునీ..కూర్చునీ, వెన్నులు లాగేస్తుంటే..కాస్త నిమురుకుంటున్నాం!
SARMA





కంగ్రాట్స్!!..అబ్బాయి!..అన్నట్టు మీ ఆవిడ ప్రెగ్నెన్సీ టైం లో యోగా ప్రోగ్రామ్స్ బాగా చూసేవారు కదూ!?..
OPERATION THEATRE
SARMA



మీ ఇంట్లో పెళ్ళికి.. మా అత్తగార్నైతే ఏ ఓల్డేజ్ హోం లోనో ఓ నాలుగ్రోజులు ఉంచేసి రావచ్చు. కానీ మా టామీ 'సంగతేంటాని... ఆలోచిస్తున్నాం!....
SARMA


ఇదుగో బాబూ! నువ్వేసుకున్న ఏప్రాన్ లాంటిది ఒకటి తెచ్చి మావారికివ్వు! ఎంతిన్నా మీద పడేసుకోవడం అలవాటయింది!
హోటల్ రుచి
SARMA



ఉదయం నుండీ ఆ సెలబ్రిటీ అంతిమయాత్ర అలా చూస్తూ కూర్చున్నారా!? వంటైనా చేసారా!?...
అబ్బ! ఉండండి! కాసేపట్లో కపాల మోక్షం అయిపోతుంది! అది అవంగానే స్నానం చేసి వండేస్తాను!...
SARMA





మేమీ ఇల్లు కట్టుకోకముందు ఇక్కడున్న ఖాళీ స్థలంలోకి ఆపక్క అపార్ట్‌మెంట్లో వాళ్ళకి చెత్త విసిరేయడం అలవాటు పిన్నీ!... ఇప్పటికీ అదే బుద్ధి.....
SARMA



నలభై ఎనిమిది గంటలు గడిస్తే గానీ... మా నాన్న సంగతేమీ చెప్పలేరా!?... పోన్లెండి! మేమూ నాలుగు రోజులు గడిస్తే గానీ... మీ బిల్ విషయమేమీ చెప్పలేం!!....
ICCU
SARMA



క్రైం బ్రాంచ్
మా ఆవిడ్ని మీ క్లూస్ టీం లోకి తీస్కోండి సార్!
ఎందులోనుండైనా గొప్ప క్లూలు లాగుతుంది!
SARMA



రెండ్నెల్ల ముందే మీరు లోయర్ బెర్త్ బుక్ చేసుకున్నారన్నది నిజమే కావచ్చు! కానీ..నా ఈ పెర్సనాలిటీకి నేను అప్పర్ బెర్త్ ఎక్కగలనా?!..మీరే చెప్పండి!
SARMA






చట్టబద్ధమైన హెచ్చరిక:
మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం!
మద్యం సేవించి వాహనం నడపడం మీకూ, ఇతరులకూ ప్రమాదకరం!
గమనిక: మద్యపాన నిషేధం ప్రభుత్వ ఖజానాకి హానికరం!!
SARMA



ఆయన పోలేదు 'సు'మండీ! రోజూ ఆఫీసుకి 'లేటు'గా వస్తాడని... మా బాసే అలా వ్రాయించాడు!
!!??
Govt. Office
లేటు శంకర్రావు
Late SANKARARAO
OFFICE SUPERINTENDENT
SARMA



అమ్మా! నాన్నని చూడు!.. ఆ కామెడీ ప్రోగ్రాంలో వేసిన
ఆడవేషంలోనే.. ఆ ఆంటీతో ఎటో వెళ్తున్నాడు!...
SARMA


కుడి మోకాలిచిప్ప అరిగిపోయిందెందుకు?
రెండుకాళ్ళూ సమానంగానే వాడతాను కదా?
శుభ కార్యాలన్నిటికీ కుడికాలే ముందుపెట్టి
వెళ్తూంటారు కదా! అందుకు!!...
MBBS, MS
SARMA


డాక్టరుగారు నా వయసెంతని అడిగినప్పుడు
మీరు మాట్లాడకండి.. నేను చెప్పుకుంటా!
డాక్టర్ కైలాసం
MBBS, MD
SARMA



ఈ కాలం పిల్లల పెళ్ళిళ్ళకి జాతకాలు కలిసినా కలవకపోయినా...
ఓ రెండేళ్ళన్యోన్యంగానే ఉంటారు.. ఆ తర్వాత సంగతి ఏ జాతకాలూ
చెప్పలేవు!!...
SARMA



మా పనిమనిషిని కూడా పిల్చివెళ్ళండి! అదిటైంకి వస్తేనే మేం మీ ఇంటి పెళ్ళికి టైంకి రాగలం!
SARMA



మొన్న,నిన్న సడెన్‌గా పడ్డ వర్షాల వల్ల మీబట్టలేవీ ఆరలేదు. ఇవాళ్టికి మీ నాన్నగారి డైపర్ వాడండి!
SARMA





... ఆయనకేం వడ్డించొద్దు వదినగారూ! ఏదో మీరు పిల్చారని వచ్చాంగానీ.. ఆయనకేం పడవు! పప్పు పైత్యం.. అన్నం లావు!!
.. కాస్త మజ్జిగ అన్నం తింటార్లెండి!!..
SARMA


టిట్ ఫర్ టాట్ టాలెంట్ స్కూల్
CLASS-V
SS-VI
CLAS
ADMN OFFICE
SARMA
వద్దు! వద్దు!! మీ అబ్బాయిని స్కూల్లో చేర్చకండి! పిల్లలు హోంవర్క్ చెయ్యక పోతే.. పేరెంట్సుని పిల్చి... ఇలా ఎండలో నిలబెడతారు!!



వామ్మో!! యీయన అలవాటు ప్రకారం.. ప్లేట్లు కడిగేయడానికి తీసుకుపోతున్నారు!..... ఏమండీ! యిది హోటల్!!
HAND WASH
SARMA



మావారి గురక మీరు భరించలేరు! ఏమనుకోకుండా ఈ నిద్రమాత్రలు వేసుకుని పడుకోండి!!...
SARMA





డాక్టర్ మీకు గాలి మార్పు కావాలన్నారు. మన ఇంట్లో ఫ్యాన్లు, ఏసి అమ్మేసి కొత్తవి వేరే కంపెనీవి కొందాం!.....
డా॥ వాయునందనరావు MBBS, MD.
SARMA



మీ డ్రంక్ & డ్రైవ్ కేసుల నా ప్రాణం మీదికొచ్చాయి! ఈయన్ని రోజూ బార్‌కి తీసుకెళ్లి, తీసుకురాలేక ఛస్తున్నా!!... ..పోనీ కొంపలోనే తాగమంటే.. లాగినట్లుండదుట!!...
SARMA



అయిదో పదో ధర్మం చేమంటే...
ముష్టి సినట్లు ఓ రూపాయే ఇత్తారేంటి!?...
బిచ్చం!
ముష్టి ఘాతం



...మా ఆయనా!?
ఎప్పట్లాగే ఆయన
కంపెనీ పనుల్లో బిజీ!!...
థాంక్స్ ఫర్ యువర్ కంపెనీరా!!
... ఛీర్స్!!
మద్యపానం ఆరోగ్యానికి హానికరం!






మీ బావ టాయిలెట్ లోకి సెల్‌ఫోన్ తీసుకుపోయి
వాట్సాప్, ఫేసుబుక్కూ చూస్కుంటూ కూర్చుండి పోతున్నారని,
వెస్ట్రన్ కమోడ్ తీయించేసి, ఇండియన్‌ది పెట్టించేసానే!!...



అయన్ని కాఫీ తాగుతారా అని అడిగితే వద్దన్నారు.
మీరేంటి? ఫర్లేదు వాడలాగే అంటాడు గానీ పట్టుకురా అంటారు!
అంత బ్రతిమాలి ఇవ్వడం అవసరమా?



ఇందులోఉన్న తేదీల్లోనే కళ్యాణమండపాలు ఖాళీలట!
ఈవెంట్ మేనేజ్‌మెంటు, బ్యూటీషియన్స్ కూడా ఆ తేదీల్లోనే ఖాళీలట!
వాటిల్లోనే ఏదో ఒకరోజుకి పెళ్ళిముహూర్తం పెట్టండి!...
SARMA


నామిసెస్‌కి కూడా వాళ్ళకంపెనీ వర్క్ ఫ్రమ్ హోమ్ పెర్మిషన్ ఇచ్చింది. అంచేత నేనాఫీసుకొచ్చే పన్చేస్తా సార్! ప్లీజ్!!
SOLUTECH Pvt Ltd
SARMA



కార్పొరేట్ ఉద్యోగి:
(ఆఫీస్) వర్క్ ఫ్రమ్ హోమ్!
గవర్నమెంట్ ఉద్యోగి:
(హోమ్) వర్క్ ఫ్రమ్ ఆఫీస్!
OUT
IN
గురూ! ఓ అర్జెంట్ పర్సనల్ పనుందండి. బయటకెళ్తున్నా! బాస్ ఎప్పుడడిగితే అప్పుడు..ఇప్పుడే వెళ్ళాడని చెప్పు!
SARMA



పోయేముందు నీతో ఏదో చెప్పాలని తెగ బాధపడిందిట..మీ ఆవిడ! అది చెప్పకపోతే ఆగదుట!..అందుకని నిన్ను తీసుకురమ్మంది!....
SARMA


పూర్వం ఇలాంటి ముద్దుసీన్ల కోసం వెంపర్లాడుతూ ఇంగ్లీషుసినిమాలకి పరిగెట్టేవాళ్లం! ఇప్పుడు ప్రతీ తెలుగుసినిమాలోనూ ఇంట్లోనే చూస్తున్నాం!!
SARMA


అమ్మా! మీరు రండి!
ఈ ఎపిసోడ్ అయిపోవచ్చింది బాబూ! ఈలోగా ఇంకెవర్నైనా పంపించేసేయ్!
Dr. సమయం MBBS, M.D.
SARMA




సౌత్ టూర్ వెళ్లేంగా!!.. అక్కడేమీ కళ్లారా చూడకుండా ఫొటోలు, వీడియోలు తీస్తూండిపోయారు. అవన్నీ లాక్ డౌన్ వల్ల తీరిగ్గా చూస్కుంటున్నారమ్మా.. మీ అల్లుడు!
SARMA


మా చిన్నతనంలో తిరుపతి మంగలి క్షవరం అనేవాళ్లు! ..సగం క్షవరం చేసి.. ఇంకో బేరానికి పోయేవాళ్లుట! అలా ఉందిరా మన వాడా.. నీ హెయిర్ స్టైలు!!
SARMA



మీకొచ్చిన సుగర్, బిపి, కొలెస్ట్రాల్ కి.. ఆ మందులు జీవితాంతం వాడాల్సిందే! జీవితంమీద విరక్తి కలిగితే తప్ప!!..
SARMA




రేపు మీ ఆఫీసుకి ఆకస్మిక తనిఖీకి వస్తున్నానోయ్!...
ప్రభుత్వాఫీసు
SARMA







టీవీ సీరియల్స్ చూడ్డం నాకస్సలిష్టంలేదు.. కానీ వాటిని తెగచూసే మా ఆవిడ, పిల్లలు.. బంధువులు, నామీదేమన్నా కుట్రలు చేస్తే.. ఎలా ఎదుర్కోవాలో తెల్సుకునేందుకు చూడక తప్పడంలేదు!!..
SARMA





AIRPORT DEPARTURES
మన ఇంట్లో కూడా ఇలాంటి స్కానర్ కొనుక్కుందామండి! ఏ వస్తువు ఎందులో ఉందో వెతుక్కోలేక ఛస్తున్నాను!!
SCAN
SARMA


అమ్మో! మీరా తల్లీ!! ఇప్పట్లో మా షాపుకి రావద్దమ్మా! .. క్రిందటి వారం మీరు తిరగదోడిన చీరలే ఇంకా పూర్తిగా సర్దుకోలేక ఛస్తున్నాం!!...
SARMA



Govt. Office
తమరే కద సార్!! వంటికి యోగా మంచిదని.. నిన్న ఎవర్నో పిలిపించి..డెమో ఇప్పించారు!!
!?
SARMA





మా అమ్మాయికి ఫలానా సంబంధం వచ్చిందే లక్ష్మీ!... వాళ్ళెలాంటి వాళ్ళో!?.. కాస్త వాళ్ళింటి పనిమనిషినడిగి చెబుదూ!!
SARMA



అబ్బాయి అమ్మాయిని ఏకాంతంగా అడగాల్సినవన్నీ వాట్సాప్ ద్వారా ఇక్కడే అడిగేస్తున్నట్టుంది!!
SARMA


ఇది వన్ వే ట్రాఫిక్ రోడ్డైనా సరే!...
రెండు వేపులా చూసుకు రోడ్డు
దాటాలని తెలీదా!?... అయ్!!...
SARMA


ICCU
NO ADMISSION
వెంటిలేటర్ మీదున్నాడు పాపం!!
SARMA




వృద్ధాశ్రమం
అన్నేళ్ళు నీకు చెప్పడం మర్చిపోయా!..ఇన్నాళ్ళూ నా పెన్షన్ లోంచి కొంత, కోడలికి ఇంటి ఖర్చులకని ఇస్తూండేవాడిని..ఇకపై దాన్ని నా ఖర్చులకే ఉంచుకుంటాను!
SARMA


ఇదేంటే!?..నిన్ను చూసినప్పట్నుండీ..నిన్నరాత్రి పెళ్ళిదాకా కూడా స్లిమ్‌గానే ఉన్నావే!? ఇంత హఠాత్తుగా అంత లావయిపోయావేంటే!?..
ఆ ఒబేసిటీ క్లినిక్ వాళ్ళిచ్చిన ఆర్నెల్ల గ్యారంటీ ఇందాకే అయిపోయిందండీ!
SARMA








SARMA కార్టూన్లు






SARMA కార్టూన్లు



Fold here



# సరదా టీ.వీ. వార్తలు

భీమరాజు వెంకటరమణ, 98492 39945



**సరదా టీ.వీ. వార్తలకు స్వాగతం! నా పేరు భ్రాంతికుమార్. ముందుగా ముఖ్యాంశాలు...**

- **తీవ్రవాదాన్ని పెంచుతున్న పాకిస్థాన్‌పై చర్యలు చేపట్టలేదని కేంద్రంపై నిప్పులు చెరిగిన ప్రతిపక్షం.**
- **రాష్ట్రంలో కరెంటు కోతపై ధ్వజమెత్తిన ప్రతిపక్ష నాయకుడు.**
- **హఠాత్తుగా మంత్రివర్గ విస్తరణ - కొందరు కొత్తవాళ్ళకు అవకాశం.**
- **మత కలహాలకు కారకులైన వారిని ఉక్కు పాదాలతో అణచివేస్తామన్న రాష్ట్రప్రభుత్వం.**

**వివరాలు :**

పాకిస్థాన్ తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వం ఏ చర్యలూ చేపట్టట్లేదని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు ప్రతిపక్ష నాయకులు నిన్న రాత్రి ఢిల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర నిప్పులు చెరిగారు. దాంతో రాకపోకలకి పూర్తిగా అంతరాయం కలిగింది. కొంతమంది కొత్త నాయకులు నిప్పులు చెరగడంతో అనుభవంలేక తమ పాదాలపైనే పోసుకుని గంతులు వేస్తూ హాహాకారాలు చేయగా వారిని ఆసుపత్రికి తరలించారు.

అది తెలుసుకున్న అధికార పక్ష నాయకులు అక్కడకు వచ్చి- నిప్పులు చెరగడంలో ఆ నాయకుల చేతగాని తనాన్ని ఎద్దేవా చేస్తూ దుమ్మెత్తిపోసారు. ఫలితంగా ఇరువర్గాల నాయకుల కళ్ళలో దుమ్ము పడి కళ్ళు మంటలెత్తి... చిందులు వేసారు. వెంటనే వారందరినీ ఎయిమ్స్‌కి తరలించారు. అందులో నలుగురి కళ్ళ పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి వర్గాల భోగట్టా.

నగరంలో ఇలా నిప్పులు చెరగడం, దుమ్మెత్తి పోయడం లాంటి చర్యలు మంచివి కావని ఆ పనులేవో వాస్తవాధీన రేఖ వెంబడి చేస్తే కాస్త ప్రయోజనం ఉంటుం దని పలువురు రక్షణ నిపుణులు అభిప్రాయ పడ్డారు.

**ఇప్పుడు కాసేపు ప్రకటనలు :**

(సంతానం లేక బాధపడుతున్నారా? మీకో శుభవార్త.... తంజావూరు నుండి స్వామీ






## కరోన పంచ్

*(చేయి కడుక్కొని మరీ చదవండి)*

**లాక్ డౌన్‌లో నేర్చుకున్న వంటలతో హ్యాపీగా ఓ రెస్టారెంట్ పెట్టొచ్చు! కానీ సమస్య ఏంటంటే అందరూ నేర్చుకున్నారు...వంట!!**




తంతానంద నగరానికి విచ్చేసి స్థానిక బస్టాండు ప్రక్కన కనకదుర్గా లాడ్జిలో స్థిరంగా ఉన్నారు. స్వామివారు ఎడమకాలితో తంతే ఆడపిల్ల, కుడికాలితో తంతే మగపిల్లాడు, రెండు కాళ్ళతో తంతే కవలలు పుట్టడం ఖాయం. సంవత్సరం లోగా ఫలితం కనపడకపోతే మీ డబ్బు వాపస్.

**గమనిక:**స్వామివారు రోజుకు వందమందిని మాత్రమే తంతారు. వెంటనే అపాయింట్‌మెంట్ కోసం (క్రింది నంబర్లకు సంప్రదించండి.)

**తిరిగి వార్తల్లోకి స్వాగతం...**

రాష్ట్రంలో విద్యుత్ కోతను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ నిన్న రాత్రి ప్రతిపక్ష నాయకుడు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అలా ఎత్తడం వల్ల ఆ ధ్వజం పైన కరెంటు తీగలకు తగిలి, నిప్పురవ్వలు ఎగసిపడి, ప్రక్కనున్న ట్రాన్స్‌ఫార్మర్ తగలబడి నగరమంతా కరెంటు పోయింది.

ఈ సంఘటనకు విద్యుత్ మంత్రి తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం విద్యుత్ కొరత తీర్చ డానికి చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోందని, ఇప్పుడు ఈయనగారు వచ్చి ధ్వజమెత్తాల్సిన అవసరమే మొచ్చిందని, అది కూడా విద్యుత్ స్తంభం ఉన్న చోట ఎందుకు ఎత్తాల్సి వచ్చిందని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ విరుచుకుపడ్డారు. అలా విరుచుకు పడడం వల్ల ఆయన తలకు బలమైన దెబ్బ తగిలి మతిస్థిమితం పూర్తిగా కోల్పోయారు. వెంటనే ఆయన్ను ప్రక్కనే ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు ఆయనకు జనరేటర్‌తో కరెంటు షాకులు ఇచ్చారు. పది షాకుల తర్వాత 'మంత్రి గారికి మతి పోయినా, మనిషి దక్కాడు.' అని డాక్టర్లు చెప్పారు. ఆయన అనుచరులు మంత్రిగారి భార్య చుట్టూ చేరి ఉప ఎన్నికల్లో నిలబడవల సినదిగా నినాదాలు చేసారు.

ఈ రోజు జరిగిన మంత్రివర్గ విస్తరణలో కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన ఎమ్.ఎల్.ఏ అయోమయపు ఆనందరావుకి అవకాశం లభించింది. ఈ ఊహించని పరిణామానికి ఆయన ఉబ్బితబ్బిబ్బయ్యారు.

ఆయన్ను పరీక్షించిన డాక్టరు రావు గారు, "హఠాత్తుగా మంత్రి పదవి రావడం వల్ల ఆయన బాగా ఉబ్బారని, అందుకే విపరీతం గా తబ్బిబ్బయ్యారని, ఆయనకు పెద్దాపరేషన్ చెయ్యాలని, ఆ పరిజ్ఞానం ఉన్న వైద్యులు ఇక్కడ లేరని, తను చేయగలిగింది ఏమీలేద" ని చేతులెత్తేసారు.

ఆ గది సీలింగు ఎత్తు తక్కువగా ఉండడం వల్ల ఆయన చేతులు ఫ్యాను రెక్కలకు తగలడం తో తీవ్రంగా గాయాలయ్యాయి.

మతతత్వ శక్తులను ఉక్కుపాదాలతో అణచి వేస్తామని నిన్న జరిగిన అత్యవసర సమావేశం లో హోం మంత్రి ప్రకటించారు.

పదివేల ఉక్కుపాదాల కోసం జర్మనీ కంపె నీకి ఆర్డరు ఇచ్చామని, అందుకు సుమారు ఐదువందల కోట్లు ఖర్చవుతుందని, దానికోసం ప్రపంచ బ్యాంకు అప్పు ఇప్పటికే ఖరారు అయిందని ఆయన వివరించారు.

ఆ ఉక్కుపాదాలు రాగానే మతతత్వ శక్తు లను పూర్తిగా అణచివేస్తామని ఆయన స్పష్టం చేసారు.

ఈ వార్తలు ఇంతటితో సమాప్తం...
నమస్కారం.



# మతిమరుపు మురళి

**-అవ్వారు శ్రీధర్ బాబు, 8500130770**

**ము**రళి ఒక పెద్ద బౌండ్ పుస్తకం కేసి ఉరిమి ఉరిమి చూస్తున్నాడు. ఇది కరోనా కాలం.... నోట్లో వేళ్ళు పెట్టుకోకండి అని నెత్తి నోరు మొత్తుకొని చెప్తున్నా ....మరిచిపోయి గోళ్లను కసకసా కొరకుతున్నాడు. అన్నట్టు మీకో విషయం చెప్పాలి... సినిమా పేర్లకు వెనకాల ట్యాగ్‌లాగా మన మురళి పేరు ముందు ఒక ట్యాగ్ ఉంది...మతిమరుపు అని. పెళ్లి కాని ప్రసాదులా... మతిమరుపు మురళి.

మురళి అలా ఉరుమి చూస్తున్న స్థితిలోనే ఉండనిచ్చి మనం కాసేపు అతని గతంలోకి తొంగి చూద్దాం... కాసేపంటే.. కాసేపే.

చిన్నప్పుడెప్పుడో మురళి అమ్మ “రేయ్! కూరగాయలు తీసుకురారా మధ్యాహ్నం భోజనాకి” అంటూ-జేబులో డబ్బులు పెట్టి పంపించింది.

మనోడు ఆటల్లో మునిగిపోయి మర్చిపోయి ఇంటికి రాగానే, అమ్మ-“కూరగాయలేవిరా?” అడిగితే... దీనంగా ముఖంపెట్టి మరిచిపోయానమ్మ అన్నప్పుడు, అమ్మ-“పిచ్చి నాయనా!” అంటూ తల నిమిరి ఇచ్చిన డబ్బులు లేవిరా అని అడగటం మర్చిపోయినప్పట్నుండి మురళికి మతిమరుపు అంటే ఇష్టం ఏర్పడ్డది.

ఆ తర్వాత కాలేజీలో స్నేహితులు పార్టీ అడిగినప్పుడల్లా హ్యాండ్ ఇచ్చేసి... సింపుల్‌గా మర్చిపోయాను... అన్నప్పుడు మతిమరుపు మీద ప్రేమ ఎక్కువై...ఇదేదో బాగుందని నిజంగానే మతిమరపుని తనలో ఉంచేసుకున్నాడు. (చెప్పాను కదండీ నేను మాటంటే మాటే గతంలోకి కాసేపే అన్నాను. మర్చిపోలేదు కదా)


ఈ మధ్యకాలంలో ఆఫీసు బాసు నుండి అక్షింతలు పడ్డాక మతిమరుపు వలన కూడా కష్టం ఉంది, అని తెలుసుకొని ‘మతి మరపుని మర్చిపోవడం ఎలా’ అనే ఒక పెద్ద పుస్తకాన్ని కొని... చదవటం అపుడపుడు మర్చిపోతుండేవాడు. అలాగే చదివిన విషయాలు కూడా!

ఇక ప్రస్తుతానికి వస్తే... మరలా కూరగాయల సీను రిపీట్ అయింది. కాకపోతే ఈసారి సతీమణి చెప్పింది తీసుకురమ్మని. ఈయన సంగతి తెలుసు కాబట్టి కాగితంపై అన్నీ రాసి జేబులో కూడా పెట్టింది. మన మతిమరుపు మురళి యధాప్రకారం స్నేహితులతో కాలక్షేపం చేసి ఖాళీ చేతులతో ఇంటికి వచ్చాడు. అమ్మ అయితే తల నిమిరింది కానీ, సతీమణి- “అప్పటికీ కాగితం రాసి, జేబులో కూడా పెట్టాను.” అంటూ తల బొప్పి కట్టేటట్లు మొట్టికాయలు వేసేసరికి బెంబేలెత్తాడు.



ఇంతకీ ఆ పుస్తకాన్ని ఉరిమి ఉరిమి చూసేది ఎందుకంటే.... దానిలో మర్చిపోకుండా కాగితంలో రాసుకోండి అని ఉంది, కానీ మధ్య మధ్యలో రాసుకున్న కాగితాన్ని తీసి చూసుకోవాలి అని రచయిత రాయడం ఎందుకు మర్చిపోయాడు అని.






**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి పంపిన ఈమెయిల్ పట్టుకుని స్నేహితుని దగ్గరకు వెళ్తాడు చందు. అక్కడ రామం భార్య విషయం తెలిసి చందుకి ఓ సంబంధం గురించి చెబుతుంది. ఆ అమ్మాయిని హోటల్‌లో కలుస్తాడు చందు. ఆ అమ్మాయి చందుకి నచ్చదు. రచన డాన్స్ నేర్పించడానికి ఇందువాళ్ళింటికి వెళ్తుంది. మెక్సికన్ కిడ్నాపర్ ఓసెకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం మొదలవుతుంది...

ప్రస్తుతం...

**రామం, తన భార్య ఇందు, వేదిక పైకి ఎప్పుడొస్తుందా అని చూడసాగాడు.**

**ప్రెసిడెంట్ రాఘవరావ్, తన కూతురు ఇందు, వేదిక పైకి ఎప్పుడొస్తుందా అని చూడసాగాడు.**

**కిడ్నాపర్ ఓలే, తాను కిడ్నాప్ చేయాల్సిన అమ్మాయి.. వేదిక పైకి ఎప్పుడొస్తుందా అని చూడసాగారు.**

**కాలం వేగంగా కదులుతోంది.**

**"మాయదారి మైసమ్మో మైసమ్మ పాటకు ఇప్పుడు కొందరు అమ్మాయిలు డాన్స్ చేస్తారు." ప్రకటించింది యాంకర్.**

**"ఇది మూడో ప్రోగ్రాం." లెక్కపెట్టుకున్నాడు ఓలే.**

ఆరుమంది అమ్మాయిలు వేదిక మీదికి వచ్చారు. వేదిక పక్కనే ఉన్న సౌండ్ సిస్టంలో పాట ప్రారంభం అయ్యింది.

అమ్మాయిలు మాస్ డాన్స్ చేసారు.

అమ్మాయిలు డాన్స్ చేస్తుంటే, వేదిక పక్కన కూడా కొందరు స్త్రీలు స్టెప్స్ వేస్తూ ఎంజాయ్ చేయసాగారు.

డాన్స్ అయిపోగానే, అందరూ చప్పట్లు కొట్టారు.

"ఇప్పుడు... అమెరికాకు ముప్పై ఏళ్లక్రితం వచ్చిన డాక్టర్ రంగినేని రామారావు దంపతులను, నార్త్-హ్యూస్టన్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ రాఘవరావు గారు సత్కరిస్తారు." అంది యాంకర్.

వేదిక మీద రెండు కుర్చీలు వేశారు. డాక్టర్ దంపతులను ఆహ్వానించి, ఆ కుర్చీలలో కూర్చోబెట్టారు.

రాఘవరావు గొంతు సవరించుకుని,"డాక్టర్ రావు గారి పేరు తెలీని తెలుగోళ్ళు... మన హ్యూస్టన్‌లో... గంతెందుకు... మన టెక్సాస్ రాష్ట్రంలోనే ఎవరూ ఉండరు." అన్నాడు.

"ఈ డాక్టర్ పేరు ఎప్పుడూ వినలేదురా!" అన్నాడు చందు, రామంతో.

"డాక్టర్ల పేర్లు, లాయర్ల పేర్లు... అవసరం వస్తే తప్ప మనకు తెలీదురా! అదే సెలబ్రిటీలనుకో ఏ చిన్న సెలబ్రిటీ పేరైనా సరే టివి ప్రోగ్రాములలో నానుతూ ఉంటుంది కాబట్టి... మనకు ఈజీగా తెలిసిపోతుంది...




...అంతెందుకు ఇక్కడున్న తెలుగువాళ్ళలో నా పేరు ఎవరికైనా తెలుసా? నేను అమెరికాకు వచ్చి పదిహేనేళ్ళు దాటిపోయింది. ఎవరికైనా విడాకులు తీసుకోవాలనే అవసరం వస్తే తప్ప నా పేరు తెలుగు వాళ్లకు తెలీదిక్కడ." అన్నాడు లాయర్ రామం.

"నిజమే!" అన్నాడు చందు తలూపుతూ.

"ఇక మీ సాఫ్ట్‌వేర్ బ్యాచ్ గురించి ఎవరికీ తెలీదు."

"సరేలే... ఆ సన్మానం చూడు!" అన్నాడు చందు.

"ఏయ్! నువ్వేకదరా నన్ను అడిగింది... ఓహో! మీ సాఫ్ట్‌వేర్ వాళ్లను ఏమైనా అంటే చాలు రెచ్చిపోతావ్!" అన్నాడు రామం.

"దంపతులను విడదీసే నీ లాయర్ వృత్తి కంటే, నా సాఫ్ట్‌వేర్ వృత్తి బెటరేలే!" అన్నాడు చందు.

రామం ఏదో అనబోయేంతలో, వాళ్ళ వెనకే నిలబడి ఉన్న ఓ వాలంటీర్, వాళ్ల ముందుకు వంగి–"సార్!...సైలెంట్‌గా వినండి సార్... ప్లీజ్!" అన్నాడు.

చందు, రామం ఇద్దరూ మొహామొహాలు చూసుకొని తలలూపారు.

రాఘవరావు తన ఉపన్యాసాన్ని కొనసాగించాడు–"డాక్టర్ గారు మస్తు మంచోడు. డాక్టర్ గారి భార్య కూడా మస్తు మంచిది. డాక్టర్ గారి పిల్లలు మస్తు మంచివారు. డాక్టర్ గారి ఇంట్లో ఉన్న కుక్క జాకీ, ఎంతమంచి దంటే...మస్తు మంచిది. ఇక డాక్టర్ గారి ఇల్లు మస్తు మంచి ఇల్లు."

"ఒరే! ఈయన ప్రిపేర్ అవనట్లున్నాడురా. వర్ణించడానికి మంచి అనే పదం తప్ప ఇంకేమీ తెలియనట్లుంది. గొప్పవాడు, మహానుభావుడు, అద్భుతమైన వాడు, అమోఘ మైనవాడు.. ఇలా ఎన్నున్నాయి. పైగా, ఈ తెలంగాణా వాళ్ళకు... మస్తు అనే పదం తప్ప సూపర్లేటివ్ డిగ్రీగా వాడడానికి ఇంకేపదం తెలీనట్లుంది. మస్తు మంచిగుంది, మస్తు బాగుంది, మస్తు దూరం ఉంది, మస్త్ చల్లగుంది, మస్త్ రేటుంటది... ఏందో ఈ మస్త్ పదాన్ని... మస్తుమస్తుగా వాడతారు... దానికి సుస్తీ వచ్చి పడిపోయేలా." అన్నాడు చందు.







"మీ ఆంధ్రోల్లు మాత్రం, చాలా అనే పదం తప్ప ఇంకేంవాడతారు? చాలా బాగుంది... చాలా దూరం ఉంది...చాలా చల్లగా ఉంది... చాలా వేడిగా ఉంది... చాలా అనే పదాన్ని చాలా చాలా వాడి... దానికి చలి జ్వరం తెప్పి చింద్రు." అంది రచన.

అకస్మాత్తుగా తమ వెనక, రామం భార్య రచన ప్రత్యక్షం అవుతుందని వాళ్ళు అనుకోలేదు.

రచన ఈసారి, డాన్స్ చేయడానికి తగిన చీరలో, మేకప్‌లో ఉంది.

రామం నవ్వి, తన ఆంధ్రా స్నేహితుడైనా చందుకు, తెలంగాణ భార్య ఐన రచనకు మధ్య సయోధ్య కుదురుస్తూ– "మీరిద్దరూ అంతలా ఫీల్ అవ్వాల్సిన అవసరం లేదు. ఇంగ్లీష్‌లో కూడా Very అనే పదం ఒకటి ఉంది. వెరీ గుడ్... వెరీ బ్యాడ్... వెరీ కోల్డ్... వెరీ హాట్... వెరీ నైస్... ఇలా 'వెరీ' ని వెర్రివెర్రిగా వాడతారు. తెలుసు కదా! ప్రతి భాషలోనూ, ప్రతి మాండలీకంలోనూ ఇలాంటివి మస్తు మస్తుగా, చాలా చాలా వాడక తప్పదు." అన్నాడు.

వాలంటీర్ మళ్ళీ క్రిందికి వంగి–"సార్! ఎందుకు సార్!... వేదిక మీద ప్రోగ్రాం నడుస్తుంటే... అది చూడకుండా ఇలా కామెంట్స్, తెలుగు క్లాసులూ..." అన్నాడు అసహనంగా.

"ఇంతకూ ఎందుకొచ్చావ్?" అన్నాడు రామం, రచనతో.

"కారు కీస్ ఇవ్వండి! లేదా మీరే వెళ్ళి తెండి. పూలు, కారులోనే ఉన్నాయి," అంది రచన.

సరేనని తలూపి, రామం బయటికి నడిచాడు. చందు, అతడిని అనుసరించాడు.

"నేనోమాటు ఉగాది పండుగకు, మాయావిడ చేసిన పచ్చడి తాగిన! గంతే!! నాకు మస్తు చెంబట్క పెట్టింది. మస్తుమాట్లు పాయఖానాకు పొయ్యిన. ఎన్ని మందులు మింగినా తగ్గలేదు. డ్యాం క్రస్ట్ గేట్లు ఎత్తినట్లుండె నా పరిస్థితి. గప్పుడు, గీ డాక్టర్ కాడికి పొయ్యిన. సత్తెం చెప్త... మీరు నమ్ముతరో నమ్మరోగాని.. ఒక్కటే గోలి, ఒక్కటే మందుగోలి రాశిండు. అది యేసుకున్న. ఆ మందుగోలి దెబ్బకు, చెంబట్క ఆగిపొయ్యింది. గంత గొప్పాయన ఈ డాక్టర్!" అన్నాడు రాఘవరావు.

"వాటీజ్ దిస్ చెంబట్క, మమ్మీ?" అడిగాడు ఓ కుర్రాడు, వాళ్ళ అమ్మను.

"చెంబట్క అంటే ఇది." అంది ఆమె, రెండు వేళ్ళు చూపిస్తూ.


"ఓ! బట్,దాన్ని మలవిసర్జన అని పిలవాలి



## కరోన పంచ్

*(చేయి కడుక్కొని మరీ చదవండి)*

**లాక్ డౌన్‌లో ఏం చేసావ్?– కడిగా, తుడిచా, మళ్లీ కడిగా, మళ్లీ తుడిచా, కడిగి కడిగి తుడిచా, తుడిచి తుడిచి కడిగా, కడిగితే తుడిచా, తుడిస్తే కడిగా!**



కదా?" అన్నాడు ఆ పిల్లాడు.

ఆ పదాన్ని వాడు, అమెరికాలో తెలుగు నేర్పించే సిలికానాంధ్ర టీచర్ల దగ్గర నేర్చుకున్నాడు.

"అవును! చెంబట్క అని... కొన్ని ప్రాంతాలలో పిలుస్తారు. ఇండియాలో, ఒకప్పుడు ఆ పనికోసం పొలాల వైపు వెళ్ళేవాళ్ళు. ఇంట్లో, టాయ్‌లెట్స్ ఉండేవికావు. అప్పుడు, క్లీన్ చేసుకోవడానికి చెంబులో నీళ్ళు తీసుకొని వెళ్ళేవారు. అలా చెంబు పట్టుకొని వెళ్ళేవారు కాబట్టి...చెంబు పట్టుకు పోయాను అని అనేవారు. అదే, క్రమక్రమంగా చెంబట్క పోయినా...అయ్యింది." చెప్పింది, కాస్త తెలుగు భాషా జ్ఞానం ఉన్న ఆ తల్లి.

వీళ్ళ టేబుల్ దగ్గరే కూర్చుని తింటున్న ఓ ముసలావిడ–"ఏందమ్మా! లేక లేక ఈడికొచ్చి సకినాలు తింటుంటే, తినేటప్పుడు ఏంది ఈ చెంబట్క లొల్లి! అంత అర్జెంటైతే, బాత్రూం కు పోరాదమ్మా!"అంది చిరాగ్గా.

"అయ్యో సారీ అండి! ఆ స్టేజ్ మీదున్న సార్, చెంబట్క అని అన్నాడు కదా? అది, నా కొడుకుకు అర్థం కాక, అడిగిండు. అందుకే, చెప్తున్న!"అంది ఆ పిల్లవాడి తల్లి.

"ఆ స్టేజి మీనున్నాయన మాట్లాడేది గూడ వింటున్నవా నువ్వు... సరేసరేలే, గసువంటి స్పీచులు వినొద్దు. వచ్చినమా! తిన్నమా!! డాన్సులు చూసినమా!!! ఇంటికొయ్యినమా... అట్లుండాలే!" అంది ఆ ముసలావిడ.

'ఆర్థోపెడిస్ట్ డాక్టర్, మోషన్స్‌ను ట్యాబ్లెట్స్ ఇచ్చాడా... అదీ అమెరికాలో అలా ఇవ్వడం కుదురుతుందా?' మనసులో అనుకుంది రచన.


అసలు విషయం ఏమిటంటే, ముందుగా ఒక ఫిజీషియన్‌ను సత్కరించాలని అనుకున్నారు. కానీ, ఆయన చివరి క్షణంలో, ఆయన భార్య చేసిన కొత్తరకం మెక్సికన్ వంటకం తినడంతో... ఆయనకు కడుపులో డైనమైట్లు పేలుతుండడంతో... ఆయన రాక క్యాన్సిల్ అయ్యింది.

ఇక, చివరి క్షణంలో, ఈ తెలుగు డాక్టర్‌ను సన్మానం కోసం, వేదిక పైకి పిలిచారు. కానీ, రాఘవరావు మాత్రం... తాను ఆల్రెడీ 'ఫిజీషియన్ డాక్టర్' కోసం విపరీతంగా ప్రిపేర్ అయిన ఉపన్యాసాన్ని కొనసాగిస్తున్నాడు.

✦✦✦

"ఒకసారి నా వేలికి గోరుచుట్టు వచ్చింది. వేలికి నిమ్మకాయ పెట్టుకున్నాను. గోరు చుట్టు తగ్గింది. కానీ, నిమ్మకాయ మురిగిపోవడం వల్ల, వేలికి ఇన్‌ఫెక్షన్ వచ్చింది. ఆ ఇన్‌ఫెక్షన్ తగ్గించిన మస్తు మంచి డాక్టర్...ఈ డాక్టర్!" అన్నాడు రాఘవరావు.

"అలాంటి ఈ డాక్టర్ దంపతులను మనం సన్మానించుకుందాం!" అని ఓ శాలువా కప్పి, దండవేసి, వారి చేతికి ఒక మెమొంటోను ఇచ్చాడు. **(సశేషం)**










*(చేయి కడుక్కొని మరీ చదవండి)*

**కరోనా పాఠం:**

**లాక్ డౌన్ వ్రతం ప్రతి యేడు ఓ పదిరోజులు చేస్తే భూమాత హ్యాపీగా ఉంటుంది!**



# అప్పారావు సెల్ఫీ గోల

దుర్గమ్ భైతి, 9959007914

**అప్పారావు సర్కారు ఆఫీసులో సాధారణ ఉద్యోగి. నెల నెలా వచ్చేది కొద్ది జీత మైనప్పటికి, భార్య, ఇద్దరు పిల్లలతో జీవనం హాయిగా గడుపుతున్నాడు. బ్యాంకు లోను తీసుకుని స్వంత ఇంటివాడు కూడా అయ్యాడు. చిన్న కుటుంబం-చింత లేని కుటుంబం, మేమిద్దరం-మాకిద్దరు అంటూ నిత్యం ఖుషీ ఖుషీగా ఉండే అప్పారావు జీవితంలోనికి మూడు సంవత్సరాల క్రితం స్మార్ట్ ఫోన్ ప్రవేశించింది.**

**సోషల్ మీడియాలో పాపులర్ కావాలనే కోరికతో రోజు పది, పదిహేను సెల్ఫీలు దిగి ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపులలో పోస్ట్ చేసేవాడు.**

"బైక్ నడుపుతున్న అప్పారావు!"

"కూరగాయలు కోస్తున్న అప్పారావు!"

"ఆఫీస్‌కు బయలుదేరుతున్న అప్పారావు!"

"హోటల్‌లో టీ తాగుతున్న అప్పారావు!"

"సినిమా చూస్తున్న అప్పారావు!"

"వంట గదిలో భార్యకు సహాయం చేస్తున్న అప్పారావు!"

"పార్కుకు పిల్లలతో వెళ్తున్న అప్పారావు!"

"బైక్‌లో పెట్రోల్ పోయించుకుంటున్న అప్పారావు!"

ఇలా...

వాట్సప్, ఫేస్‌బుక్‌లో ఫొటోలు చూసి కొందరు లైక్‌లు కొట్టేవారు. కొందరు తిట్టుకునేవారు. వాట్సప్‌లో 50 గ్రూప్‌లలో రోజుకు పది ఫొటోలకు తక్కువ కాకుండా పోస్ట్ చేసి హింసించేవాడు. చూసిన వరెస్టు సెల్ఫీ ఫొటోలు మళ్ళీ మళ్ళీ గ్రూపులలో చూడకుండా చాలా మంది అప్పారావున్న గ్రూప్ నుండి లెఫ్ట్ అయ్యారు. ఫేస్‌బుక్‌లో బ్లాక్ చేశారు.

"ఏదైనా సందర్భం ఉంటే ఒక ఫొటో పోస్ట్ చెయ్యి కానీ... రొటీన్ విషయాలు సెల్ఫీ ఎందుకు?" నచ్చ చెప్పి చూసారు. అప్పారావు తీరు మారలేదు కదా, ఇంకా ఎక్కువైంది.

మొన్నా మధ్య ఒక బంధువు చనిపోతే సతీ సమేతంగా వెళ్లిన అప్పారావు శవం పక్కన కూర్చొని సెల్ఫీ తీసుకున్నాడు.

అందరూ వింతగా చూస్తుంటే రాములమ్మ (అప్పారావు భార్య) కు తల తీసేసినట్లయింది. మరొక్కసారి బస్సు నుండి దిగేటప్పుడు సేల్ఫీ దిగుతుండగా కాలుజారి ఆస్పత్రి పాలయ్యాడు. ఆస్పత్రిలో బెడ్ మీద కూడా డాక్టర్‌తో సెల్ఫీలు దిగి పోస్ట్ చేస్తుంటే రాములమ్మకు వళ్ళు మండింది.

సెల్ఫీ గోల అప్పారావు, రాములమ్మల మధ్య చిలికి చిలికి గాలివానలా మారింది.

సేల్ఫీలకు బానిసై రాములమ్మ పై చేయి చేసుకున్నాడు. అప్పారావును విడిచి ఇద్దరు పిల్లలతో పుట్టింటికి వెళ్ళింది రాములమ్మ.

అయినను సెల్ఫీ వరద ఉధృతి తగ్గలేదు.

కొన్నాళ్ళు గడిచాక రాములమ్మను ఇంటికి రమ్మని బ్రతిమాలాడు.

సెల్ఫీలు బందు చేసే వరకు రానని చెప్పింది.

అప్పారావు వెనక్కి తగ్గలేదు.

ఒంటరి జీవితాన్ని భరించలేక కొండ పై నుండి దూకి చనిపోవాలని కొండ ఎక్కి ఒక సెల్ఫీ దిగి పోస్ట్ చేశాడు.


మస్తుగా లైక్లు, కామెంట్స్ వచ్చాయి. అంతే!



## కరోన పంచ్

*(చేయి కడుక్కొని మరీ చదవండి)*

**కరోనా పోతే మరో ఖర్మోనా రావద్దంటే పాశ్చాత్య నాగరికత కాస్త దూరంపెట్టి చేతులు, మూతులు కడుక్కుంటూ నమస్కారాలు పెడుతూ తిరగండి!**





ఆనందంగా మనసు మార్చుకుని ఇంటికి వచ్చాడు.

జీవితం బోరు కొట్టినప్పుడల్లా చనిపోవాలని ప్రయత్నాలు చేస్తూనే వున్నాడు.

రాములమ్మ అదృష్టం బాగుండి ఆ ప్రయత్నాలు ఫలించలేదు.

ఒక రోజు రైలు క్రింద పడి చనిపోవాలని పట్టాల దగ్గరికి వెళ్ళాడు.

అప్పారావు ఆత్మహత్య ప్రయత్నాలు తెలుసుకున్న రాములమ్మ ఇద్దరు పిల్లలతో ఇంటికి బయలు దేరింది.

ఒంటరితనంతో భర్తను దూరం చేసుకోవడం సరైనది కాదని, దగ్గరుండి భర్తను ఎలాగైనా మార్చుకోవాలని నిర్ణయించుకుంది.

అప్పారావు సెల్ రింగయింది.

చూసాడు రాములమ్మ ఫోన్ నుండి....

లిఫ్ట్ చేసాడు.

"ఏమండీ! నేను పిల్లలతో ఇంటికి వస్తున్నాను. మీకు నచ్చినట్లుగా ఉండండి. ఇంకెప్పుడు మిమ్మల్ని విడిచి పెట్టను." ఏడుస్తూ అంది రాములమ్మ.

అప్పారావు మనసు ద్రవించింది. త్వరగా ఇంటికెళ్లాలనుకున్నాడు. దూరం నుండి రైలు వస్తుంది. పట్టాలపై పడుకుని రైలుతో సెల్ఫీ దిగుదామని పట్టాలపై పడుకుని కెమెరా ఆన్ చేసాడు.

అంతే....

కళ్ళు తెరిచి చూసేసరికి ఎదురుగా ఉగ్ర రూపంలో రాములమ్మ గుడ్లురిమి చూస్తుంది. అక్కడి వాతావరణం వింతగా కనిపిస్తున్నది.

తను ఉన్నది ఇంట్లో కాదు పోలీస్ స్టేషన్లో.

అప్పారావు రైలు సెల్ఫీ ఫొటో... సోషల్ మీడియాలో బాణంలా... దూసుకు పోతూనే ఉన్నది.

## కరోన పంచ్

(చేయి కడుక్కొని మరీ చదవండి)

**కరోన నిజం:**

**మొగుళ్ళతో గొడవొలొద్దు... ఇప్పట్లో పనిమనుషులు వచ్చే అవకాశం లేదు!**



# కుడి ఎడమైతే

కొలూరి ప్రసాదరావు, 9346700089

**పెంటయ్య మంచి గాయకుడు. అంతేకాదు, డాన్సర్ కూడా. ఆదరించే వారు లేక అతడి ప్రతిభ మబ్బులు పట్టి పోయింది గాని, పోషకులు ఉంటే ఎల్విస్ ప్రెస్లీ లాంటి స్టార్ అయిపోయేవాడు. ఐనా బూడిద కింద నిద్రపోతున్న నిప్పు లాంటి అతడి టాలెంటుని ఒక్క కల్లు అప్పలమ్మ మాత్రమే గుర్తించ గలిగింది. పాతాళ గంగలాంటి అతడి కళాధార బయటికి రావాలంటే కల్లుతో డ్రిల్లింగ్ చేయాలని కూడా గ్రహించింది.**

ప్రతీరోజూ కచేరీ చేయించటం సాధ్యం కాదు మరియు మొగుడు తంతాడనే బెరుకుతో నెలకోసారి కల్లు దుకాణంలో ప్రోగ్రాం పెట్టేది. కావలసినంత కల్లు పోసి పాడమనేది. బంద్ రోజున ఉచిత మందు పథకంలా పీకలదాకా తాగి, తోటి తాగుబోతులకు ఫ్రీ షో చేసేవాడు.

“అప్పలమ్మ అక్కా!... నీ మొగుడు సచ్చి పోయాడే...నేనేం చేయనే తల్లీ...” అంటూ దీర్ఘాలు తీసేవాడు. కల్లు తాగిన కోతిలా గంతు లేసేవాడు.

“నా కల్లు తాగి నిక్షేపంగా కల్లు గీస్తున్న నా భర్త పోయాడని పాడతావురా ఎదవ సచ్చి నోడా!” అని మొదట్లో విసుక్కునేది, కానీ వాడి ధోరణి మారకపోవటమూ, అంత మత్తులోనూ పెంటయ్య స్వరం శ్రావ్యంగా ఉండటంతో నాగ స్వరం విన్న నాగరాణిలా తన్మయత్వం చెందేది.

ఐతే కుక్కకీ ఒక రోజు ఉన్నట్టు పెంటయ్యకీ మంచి రోజు కాదు కాదు రోజులు వచ్చాయి.

మునుపెన్నడూ లేని విధంగా వేళ్ళచింతల గూడెం మైనర్ పంచాయతీలో ఎలక్షన్ సెగ భగ్గుమంది.

మూడు టర్మలనుంచీ బ్రహ్మానందం సర్పంచి గా ఎన్నికవుతున్నాడు. ఆయనకు పోటీ లేదు. ఎదురు నిలిచే ఊహే ఎవరికీ వచ్చేది కాదు. కానీ ఈసారి పరిస్థితులు మారాయి. ఆయనకు ప్రత్యర్థిగా రంగంలోకి దిగాడు హరినాథం.

ఇన్నాళ్ళకి ఊళ్ళో రాజకీయం రసపట్టులో పడింది. ఓటర్లందరూ ఏమి జరుగుతుందోననే ఉద్విగ్నతతో గాలికి కదిలే ఆకుల్లా రెపరెప లాడారు.

హరినాథం ఎవరో కాదు, బ్రహ్మానందానికి స్వయాన చినమామ. నిజానికి బ్రహ్మానందా నిది పెద్దాపురం. వేళ్ళచింతల గూడేనికి శివారు గ్రామం. ఇదే పంచాయతీ. రెండు ఊళ్ళు కలిపి ఓటర్లు ఐదువేల లోపుంటారు. మగపిల్లలు లేక పోవటంతో హరినాథం అన్న వెంకటరత్నం బ్రహ్మానందాన్ని ఇల్లరికం తీసుకొచ్చాడు... అప్పటినుండి బ్రహ్మానందమే ఎదురులేని నాయకుడిగా చెలామణీ అవుతున్నాడు. ఇప్పుడు ప్రత్యర్థి ఎదురయ్యాడు.

రాజకీయ విశ్లేషకులు హరినాథంని వారిం చారు, పోటీ చేయొద్దని. బ్రహ్మానందం రాజ కీయ చతురత, పలుకుబడి ముందు సముద్రం ఎదుట సరస్సులా తేలి పోతావన్నారు. మరో కీలకమైన అంశమేమిటంటే బ్రహ్మానందం సొంత ఊరైన పెద్దాపురం నుండి ఒక్క ఓటు కూడా పడదన్నారు...అది అతడికి కంచుకోట. ఇక మిగిలింది వేళ్ళచింతల గూడెం. ఇక్కడ ఓట్లు చీలి చెరిసగం పడతాయి... దానివల్ల ప్రయోజనం లేదు. అందువల్ల గెలిచే అవ కాశాలు లేవన్నారు.



## కరోన పంచ్

*(చేయి కడుక్కొని మరీ చదవండి)*

**కరోన అంటే...**
**చేతులు కడక్కపోతే కరవనా అని వెంటపడే పురుగు.**



కానీ హరినాథం లెక్కలు వేరేగాఉన్నాయి.

అభిజ్ఞవర్గాల భోగట్టా ప్రకారం మూడు సార్లు ప్రసిడెంటుగా పని చేసిన బ్రహ్మానందం మీద ప్రజల్లో అసంతృప్తి ఉంది. కొత్తముఖం కోసం జనం ఎదురు చూస్తున్నారు. వేరేవాళ్ళు ఐతే కష్టంగాని అదే కుటుంబసభ్యుడు కనుక ఓటర్లు అంగీకరిస్తారు.

హరినాథం బలహీనతల్లా ప్రజలతో కలి విడిగా ఉండకపోవటం. దాన్ని అధిగమించటం కోసం నామినేషన్ వేసిన వెంటనే కేన్వా సింగ్ భారీగా చేసాడు. కావలసినంత మద్యం పోయించాడు. కోరినంత తిండి పెట్టించాడు. ఏనాడు పాలేర్లకు తప్ప మిగిలిన వారికి కనిపించని హరినాథం భార్య ఇంటింటికీ తిరిగి బొట్టు పెట్టి కుంకుమభరిణెలు ఇచ్చింది. ప్రతీ మహిళకీ చీర పెట్టింది. హరినాథం ఓటుకి వంద చొప్పున రహస్యంగా పంచి పెట్టాడు. ఇది ఊరి ఎలక్షన్ చరిత్రలో నూతన పరిణామం. ఇదివరకెప్పుడూ ఇలా ఓటర్లను ప్రలోభ పెట్ట లేదు. తమ అమూల్యమైన ఓటుకి మూల్యంగా నోటు తీసుకోలేదెవరూ. ఇదేదో బాగుందని సంతోషించారు ఓటర్లు. అందువల్ల హరినాథం ఇల్లు కార్యకర్తలతో కిటకిట లాడుతూ కొంగలు వాలిన చెరువు గట్టులా ఉంటే... తద్విరుద్ధంగా బ్రహ్మానందం ఇల్లు బొట్టులేని వితంతు నుదుటిలా బోసిపోయి ఉండేది. నామ మాత్రంగా జనం కనిపిస్తుండే వారు. ఎన్నికల ప్రచారం ముమ్మురమైంది.


హరినాథం తరపున పెంటయ్య చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. పూటుగా తాగేసి గంతులేసేవాడు. పెద్ద పెద్ద అరుపులతో ప్రచారానికి కళ తెచ్చాడు. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల ప్రచారానికి హరినాథం వైపు కేంద్ర బిందువుగా నిలిచాడు. ప్రజలని పీడించే 'తుమ్మ జిగురు'సీరియల్లాగా పదవిని పారా చూట్‌లా పట్టుకుని వేలాడుతున్నాడని ప్రత్యర్థిపై విమర్శలు గుప్పించే వాడు.

ఎన్నికలరోజున భారీబందోబస్తు ఏర్పాటు చేయబడింది. పోలింగ్‌బూత్‌లు జాతరలోని జనంలా ఓటర్లతో కిక్కిరిసిపోయాయి. బైట నిలబడిన పెంటయ్య తమకే ఓటు వేయమని మరోసారి గుర్తుచేస్తూ అభ్యర్థిస్తున్నాడు. ఎవరు గెలుస్తారోననే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

స్వల్ప మెజారిటీతో బ్రహ్మానందం గెలిచాడు. హరినాథం వైపున్న కార్యకర్తలు హాహా కారాలు చేసారు. హరినాథం, ఆయన భార్య గురించి చెప్పక్కర్లేదు... దాదాపు కోమాలోకి వెళ్ళి పోయారు.

కోలుకున్న హరినాథం పోయిన డబ్బు గురించి, పరువుగురించి విలపిస్తుంటే సాను భూతిపరులు ఓదార్చారు.

"ఆ బ్రహ్మానందం పోలింగ్ ఆఫీసరుని మానేజ్ చేసి, రిగ్గింగుకి పాల్పడ్డాడు. అందుకే గెలిచాడు" అన్నారు.




'అంతా అయిపోయాక ఇక వగచి ఏమి ప్రయోజనమ'ని హరినాథం తలపోస్తుండగా... పెంటయ్య ప్రత్యక్షమయ్యాడు.

అప్పటికే బాగా తాగి ఊగుతున్నాడు.

'అయ్యగారూ!మన పిచ్చిక గుర్తుకే ఓటేసాను... అఖండ విజయం సాధించినందుకు పార్టీ చేసుకుంటాను... మందుకి ఓ వంద ఇవ్వండి!" అని చేయి చాపాడు.

అప్పటికే పుట్టెడు దుఃఖంలో ఉన్న హరినాథం పెనం మీది గింజలా ఎగిరి పడ్డాడు.

ప్రళయకాల రుద్రుడిలా గర్జిస్తూ... ఒక భయంకరమైన బూతు తిట్టి చాచి గూబ పగలగొట్టాడు.

తాగిన మత్తు దిగిపోయి దెబ్బ పడినచోట అదుముకుంటూ, తూలి పడిన పెంటయ్యకి చప్పున గుర్తొచ్చింది.

పిచ్చుక ఎగస్పార్టీ గుర్తని, తమ చిహ్నం కప్పాసాసరని!!!

**కరోన పంచ్**

*(చేయి కడుక్కొని మరీ చదవండి)*

**మాస్కులు కట్టుకొని ఇద్దరు బ్యాంకు లోకి వెళితే, కరోనా జాగ్రత్త కోసం అనుకున్నారట బ్యాంకువారు. బ్యాంకు లూటీ దొంగలట! ఇదెక్కడి ఖర్మోనా!**



# దెయ్యాల కొంప

## కోలపల్లి ఈశ్వర్

**మనసు అంతలా పులకరించిపోవడం దేనికయ్యా అంటే - ఆమెకి అప్పటికే అర్థమైపోయింది....అతను ఆ ఉత్తరంలో ఏం రాసి ఉంటాడో...తన మనసు చెప్పింది.**

**"కొన్ని కొన్ని విషయాలు నేరుగా చెప్పడం బాగుండదు." అన్నాడు రాజేంద్ర చిలిపిగా చూస్తూ.**

**"ఎందుకటా? ఎందుకు బాగుండదటా?" తనూ చిలిపిగానే అంది పల్లవి కళ్ళను అల్లల్లాడిస్తూ.**

**"ఎ...ఎ...ఎందుకో....ఏమో....." అంటూ రంగం సినిమాలో జీవా పాటలాగా రాగం తీసాడు. తీసి అయోమయంగా దిక్కులు చూడసాగాడు. రాగం పర్‌ఫెక్ట్‌గా రాలేదని కాబోలు.**

సరిగ్గా అప్పుడే శ్రీనివాసరావు అటుకేసి వస్తుండడంతో పల్లవి ఆ ఉత్తరాన్ని జాకెట్లో దాచేసుకుని అక్కడ్నుంచి వెళ్లిపోయింది.

"ఏంటి బాబూ! ఏదో డిస్కస్ చేస్తున్నట్టు న్నారు?" చాలా మామూలుగా అడిగాడు శ్రీనివాసరావు.

"ఏముంటుందంకుల్? మన ముందున్నది ఒకే ఒక సమస్య కదా! మన ఇంటిముందున్న 'టులెట్' బోర్డ్‌ని శాశ్వతంగా తొలగించడం ఎలా? అని డిస్కస్ చేస్తున్నాం అంకుల్." అన్నాడు రాజేంద్ర టీచర్ అడిగిన ప్రశ్నకి విద్యార్థి సమాధానమిచ్చినంత వినయంగా.

"మా బాబే!... మా నాయనే!" అని పైకయితే అనలేదు గానీ, మనసులో మాత్రం అలాగే అనుకున్నాడు శ్రీనివాసరావు.

కుర్రాడిది ఎంత మంచి మనసు! ఎంత సహృదయత! ఎంత నిర్మలత! ఎంత నిష్కల్మషత! వంటి పదాలన్నీ అనుకున్నాక - ఇలాంటి కుర్రాళ్ళు నూటికి ఒక్కరున్నా చాలు ఏ ఇంటి ముందూ టులెట్ బోర్డులే వేళ్లాడవసలు.... ఎల్లప్పుడూ హౌస్‌ఫుల్లే!

అలా అనుకుంటుంటే-రాజేంద్రని కౌగలించుకోవాలనిపించింది ఆయనకు.

కానీ, బాగుండదులెమ్మని ఊరుకున్నాడు.

"ఏదైనా ఉపాయం తోచిందా?"

"ఇంకా తోచలేదంకుల్! తోచుద్ది! తోచక చచ్చుద్దా! అందులో మీ అమ్మాయి బుర్ర కూడా షార్ప్‌గా ఆలోచిచ్చుద్ది." అన్నాడు రాజేంద్ర నిబ్బరంగా.

✦✦✦

"మళ్లీ ఏమైందిరా? అలా మునగదీసుకుని కూర్చున్నావ్?" నరహరి అడిగాడు - మోకాళ్ళలో తల దూర్చుకుని పదవీభ్రష్టుడైన మినిష్టర్‌లా కూర్చుని ఉన్న పాపారావ్‌ని.

"ఆ రాజేంద్రగాడు మనం అనుకున్నట్టుగా ఇల్లు ఖాళీ చేయలేదు." పాపారావ్ బాధగా చెప్పాడు.

"అలాగా! అతను బెదిరిపోయాడనీ, ఇల్లు ఖాళీ చేసెయ్యబోతున్నాడనీ - ఇంకెవరో దిగబోతుంటే-అతన్ని కూడా చెడగొట్టేసాడనీ... ఇదంతా నీ చెవులారా విన్నావనీ చెప్పావుగా మొన్న! ఇంతలోనే అతను మనసు మార్చుకున్నాడా? ఎందుకు మానేసుకున్నట్టు? కథ ఉన్నట్టుండి భలే మలుపు తిరిగింది." అన్నాడు

**జరిగిన కథ:** శ్రీనివాసరావు ఇంట్లో అద్దెకుండటానికి ఎవరొచ్చినా ఆ ఇంట్లో దెయ్యాలున్నాయని, భయపెట్టి వెనక్కి వెళ్ళిపోయేట్లు చేస్తుంటాడు శ్రీనివాసరావు మేనల్లుడు పాపారావు. రాజేంద్ర కలంస్నేహితురాలు పల్లవి తండ్రి శ్రీనివాసరావు. ఉద్యోగం వచ్చి శ్రీనివాసరావు ఇంట్లో అద్దెకి దిగుతాడు రాజేంద్ర. భానుప్రకాష్‌తో శ్రీనివాసరావు ఇంట్లో దెయ్యాలున్నాయని ఆ ఇంట్లో అద్దెకి దిగొద్దని చెప్తాడు రాజేంద్ర. ఆ విషయం శ్రీనివాసరావుకి తెలిసి కోపంగా రగిలిపోతూ రాజేంద్రని నిలదీస్తాడు. ఆ పరిస్థితి నుంచి సమయస్ఫూర్తితో బయటపడతాడు రాజేంద్ర. పల్లవికి ఓ ఉత్తరం ఇస్తాడు రాజేంద్ర. **అప్పుడు...**

నరహరి ముక్కు పిండుకుంటూ.

"అదే నాకూ అర్థం కావట్లేదురా."

''ఇందులో అర్థం కాకపోవడానికి ఏముంది? మీ మరదలి అందానికి దాసుడై పోయి - దెయ్యాలు పీక్కు తింటే తిన్నాయి లెమ్మని, మనసు మార్చేసుకుని ఉంటాడు... దట్సాల్!"

"అంతేనంటావా!?"

"ముమ్మాటికీ అంతే! లేకపోతే, రేపో మాపో ఇల్లు ఖాళీ చేసెయ్యబోతున్నట్టు ఇరవై రోజుల క్రితం చెప్పినవాడు ఇంకా అక్కడే ఉన్నాడంటే దాని అర్థం ఏమిటి?" నరహరి తన మాటల్ని సమర్థించుకుంటూ అన్నాడు.

"అలాగే ఎందుకనుకోవాలి? ఇంకో ఇల్లు ఏదీ దొరక్క ఇంకా అక్కడే కంటిన్యూ అవు తున్నాడని అనుకోవచ్చుగా!"

"ట్రాష్....గట్టిగా ప్రయత్నిస్తే ఇరవై రోజుల వ్యవధిలో ఇల్లే దొరక్కుండా పోతుందా?" నరహరి మిత్రుడి మాటల్ని కొట్టి పారేసాడు.

"అతను డెఫినిట్‌గా నీ మరదలి మీద మోజు పెంచేసుకుని ఉంటాడు. ఆ మోజులో మునిగి ఉంటాడు. అందులో సందేహం లేదు. అదే అతన్ని అక్కడ ఆగేలా చేసిన పాయింటు." అంటూ తన వాదాన్ని మరోసారి సమర్థించు కున్నాడు... తగ్గేదే లేదన్నట్టు.

పాపారావ్ ముఖం పెంకులా మాడి పోయింది.

"న్నో!...అలా జరగటానికి వీల్లేదు....పల్లవి నాకు తప్ప వేరెవ్వరికీ దక్కటానికి వీల్లేదు." అన్నాడు పిడికిళ్ళు బిగించి, పళ్ళు పటపట కొరుకుతూ (అవేమన్నా బఠాణీలా?)

"అలాగని నువ్విక్కడ లబలబలాడుతూ కూర్చుంటే సరిపోతుందా? ఏదోకటి చెయ్యాలి గానీ....." అన్నాడు నరహరి మరింత ఆజ్యం పోస్తూ.

"ఏం చెయ్యమంటావ్‌రా నన్ను?"

నరహరి కణతలు రుద్దుకుంటూ కాసేపు తీవ్రంగా ఆలోచించాడు. కణతలు నొప్పెట్టి ఆపేసాడు.

"నాకేమనిపిస్తోందంటే?" అన్నాడు ఆలోచిం చడం అయ్యాక.

"ఆ నాన్చుడు ఎందుకురా? నేనిక్కడ టెన్షన్ తో ఛస్తుంటే.....ఏమనిపిస్తోంది? తొందరగా చెప్పరా?"

"లోగడ జరిగిన ఇన్సిడెంట్‌కి అతనొకసారి బెదరిపోవడం జరిగింది కాబట్టి....మరోసారి మళ్లీ రాళ్ళవర్షం కురిపిస్తే.....ఆ ఇంట్లో దెయ్యా లున్నాయన్న సంగతి మరొకసారి రూఢీ అయ్యి, అతనికి మరోసారి రిమైండ్ చేసినట్టవుతుంది, దాంతో అతనా ఇల్లు ఖాళీ చేసేయాలన్న ఆలో చనలోకి మళ్ళీ వస్తాడు. స్ట్రాంగ్‌గా భయ పడతాడు."

మిత్రుడు అంటుంటే-'ఇదేదో బాగానే వున్న ట్టుందే!' అని అనిపించింది పాపారావ్‌కి.


"సరే! ఇవ్వాళ రాత్రికే మళ్ళీ రాళ్ళవర్షం కురిపిస్తాను." అంటూ తలాడించాడు.


✦✦✦


"నిన్నటి నా ఉత్తరానికి సమాధానం ఇవ్వ లేదేంటి?"

శ్రీనివాసరావు బాత్‌రూమ్‌లో దూరిన సమ యం కనిపెట్టి, పల్లవిని ఒంటరిగా దొరక పుచ్చుకుని అడిగేసాడు రాజేంద్ర.

ఆమెతో ఒంటరిగా మాట్లాడేందుకు అదే అతనికి తగిన సమయం.






"అబ్బో! అబ్బాయిగారికి చాలా ధైర్యం వచ్చేసిందే?!" అని అనాలనుకుంది... ముసి ముసి నవ్వు అడ్డం రావడంతో ఆగిపోయింది.

"ఏమని ఇవ్వమంటారు?" లోపలి ముసి ముసి నవ్వుని బయటికి రానిచ్చింది.

"అదేం ప్రశ్న పల్లవీ? నీనుండి నెగటివ్ ఆన్సర్ ఎక్స్‌పెక్ట్ చేసేవాడినయితే... అసలా ఉత్తరం ఎందుకు రాస్తాను?..." అన్నాడు రాజేంద్ర – ఆమె అంతరంగాన్ని చదవాలని చూస్తూ.

శ్రీనివాసరావు ఉన్నప్పుడు అతనామెను పల్లవిగారూ...మీరూ... అవునండీ... అంటూ ఉంటాడు. ఆయన లేనప్పుడు ఇదిగో... ఇలా ఏకవచనంతో విజృంభిస్తాడు.

"అయితే, మీరు నానుండి పాజిటివ్ ఆన్సర్ ని మాత్రమే ఎక్స్‌పెక్ట్ చేస్తున్నరన్నమాట!?"

"సెంట్ పర్సంట్! ఏం?... నేనందుకు తగనా?" అతను ఎదురుప్రశ్న వేసాడు. అతనికి ఆమె జవాబు తెలుస్తున్నా... ఆమె నోటంట వినాలని ఆరాటం!

"ఎందుకు తగరూ? పూర్తిగా తగుదురు!" అనుకుంది పల్లవి మనసులో – "అఫ్‌కోర్స్...." అంటూ నవ్వేసింది పైకి.

"ప్లీజ్ పల్లవీ! త్వరగా చెప్పు? మళ్ళీ మీ నాన్నగారు వచ్చేస్తారు." రాజేంద్ర ఆత్రంగా అన్నాడు.

పల్లవి బిడియంగా నవ్వి తల దించుకుంది.

"నాకూ...మీ...రంటే...ఇష్టమే... కానీ..."

"ఊఁ కానీ..." రాజేంద్ర కళ్ళెగరేసాడు... చెప్పమన్నట్లు. అప్పటికే అతని మనసు దూది పింజలా ఎగురుతోంది.

"మా నాన్న గురించే భయంగా వుంది. మీరు ఆయన మనసులో మరింత మంచి స్థానం సంపాదించగలిగితే... అప్పుడు మన పెళ్లి విషయం ఆయన దగ్గర కదపటానికి బాగుంటుంది. 'పెళ్లి' అనే పదం ఉచ్చరిస్తున్నప్పుడు ఆమె చెంపలు సిగ్గుతో మంకెనపువ్వులు అయ్యాయి.

'అబ్బ! మంకెన పువ్వుల్లాంటి నీ చెంపలు ఎంత బాగున్నాయి పల్లవీ!' అనాలనిపించింది రాజేంద్రకి.


కానీ, నాలుకని అదుపులో పెట్టుకున్నాడు.


"నేనూ అదే ప్రయత్నంలో ఉన్నాను పల్లవీ! దానికి నాకు ఒక్కటే మార్గం కనిపిస్తోంది. మీ ఇంటి...సారీ...మన ఇంటిముందున్న టులెట్

**కరోన పంచ్**

**(చేయి కడుక్కొని మరీ చదవండి)**

**కరోనాదెయ్యం వస్తే మందులతో పోతుందేమో గానీ...**
**ఈగో దెయ్యం పడితే మాత్రం అంత ఈజీగా పోదండోయ్...**
**జాగ్రత్త!**






బోర్డ్‌ని శాశ్వతంగా తొలగించగలగటం." అన్నాడు నుదుటిమీద చిన్నగా గీరుకుంటూ.

"అది జరిగే పనే అంటారా?"

"వేర్ దేరీజ్ ఎ విల్ – దేరీజ్ ఎ వే అన్నారు పెద్దలు... ఆలోచిస్తున్నాను. ఏదోక ఉపాయం తట్టకపోతుందా?" కాన్ఫిడెంట్‌గా అన్నాడు రాజేంద్ర.

అంతలో– "ఏంటయ్యా ఉపాయం అంటున్నావ్?" అంటూ వేంచేసాడు పెద్దాయన.

"మా మధ్య వేరే మాటలు ఏముంటాయంకుల్? ఇరవై నాలుగు గంటలకి మరో పదిగంటలు కలిపి – ఒక్కటే ఆలోచన... మన ఇంటిముందు టులెట్ బోర్డ్ ఉండకూడదు.... ఎలా?... ఎలా?... ఎలా?!!?"

"అవున్నాన్నా! రాజేంద్రగారి ఆలోచన ఎంతసేపూ దీన్ని గురించే! ఆలోచించీ ఆలోచించీ బుర్ర పాడు చేసుకునేలా ఉన్నారు... మొన్న ఆఫీసులో కూడా వీళ్ళ బాస్ పిలిచి – చెప్పిన పని అయ్యిందా? అని అడిగితే – ఆ ఆలోచనలోనే ఉన్నాన్సార్... త్వరలోనే ఆ టులెట్ బోర్డ్ తీసేస్తాను అన్నాట్ట. అంతలా అతని బుర్రలో ఈ టులెట్ బోర్డ్ నాటుకుని పోయి వుంది. ఆ కార్యం పూర్తయ్యేదాకా నిద్రపోయేలా లేదు. ఇందాకటినుండీ అదే డిస్కషన్."

'వెధవ బుర్ర పాడైపోతే పోతుంది లేద్దూ! మనకి మన ప్రాబ్లం సాల్వ్ అవ్వడం ముఖ్యం.' అనుకున్నాడు శ్రీనివాసరావు మనసులో.

"మరీ అంతగా ఆలోచించి బుర్ర పాడుచేసుకోకు బాబూ!... అసలే పెళ్లి కావలసిన కుర్రాడివి. బోలెడంత భవిష్యత్తు ఉన్నవాడివి. జరిగేదే జరుగుతుంది. నాకు నీ భవిష్యత్తు ముఖ్యం." అన్నాడు పెద్ద శ్రయోభిలాషిలా.

"అలాగే అంకుల్! లిమిట్‌గా ఆలోచించి... బుర్రని కొంచెం కొంచెం పాడు చేసుకుంటాన్లెండి...." అన్నాడు రాజేంద్ర – అఖిల భారత బుద్ధిమంతుల సంఘానికి అధ్యక్షుడి లెవెల్లో ఫోజు పెడుతూ.

ఆ జోక్‌కి పల్లవి విరగబడి నవ్వగా, శ్రీనివాసరావు ఆమెకేసి మురిపెంగా చూసాడు.

✦✦✦

"అదేంటండీ! ఉత్తరాలన్నింటిని చెత్తబుట్టలో పడేస్తున్నారు?" అంది పల్లవి ఆశ్చర్యంగా.

"ఏమిటో పల్లవీ!... ఈ మధ్య ఎవ్వరికీ ఉత్తరాలు రాయబుద్ధి కావటంలేదు." రాజేంద్ర చిరాగ్గా ముఖంపెట్టి అన్నాడు.

"ఎందుకని అలా?"

"ఎందుకంటే? ఒక అమ్మాయి మనసు నిండా నిండిపోయి వేరే ఆలోచనలే పుట్టకుండా చేసేస్తుంటే అడ్డమైనవాళ్లకీ ఉత్తరాలు ఎలా రాసేది?" అన్నాడు. **(సశేషం)**

## అదన్నమాట!





## కరోన పంచ్

(చేయి కడుక్కొని మరీ చదవండి)

**కరోనా తంత్రం:**

**మాస్కు తీస్కో... మూతి ముక్కు మూస్కో... శానిటైజర్ రాస్కో... నమస్కారం చేస్కో!**







## కార్టూనిస్ట్-శంకు ఫన్ ప్రశ్నలకు- సుదర్శనమ్ పంచ్ సమాధానాలు

✦ కొందరు జీవితంలో హాస్యాన్ని, తెలుగు వంటకంలో ఇంగువతో పోలుస్తారు... మరి మీరు దేనితో పోలుస్తారు మహాశయా?

**ఉప్పుతో పోలుస్తా... ఎక్కువైతే ఊస్తాం... తక్కువైతే పక్కకు తోస్తాం!**



✦ బతికి సాధించలేనిది చచ్చి సాధించగలిగారు... అని ఏ సందర్భంలో అనిపిస్తుంది?

**పోతూ పోతూ... అప్పు ఎగ్గొట్టినవాడికి పెళ్ళాన్నిచ్చి పెళ్ళి చేసి మరీ పోవటం!**




✦ నవ్వే మగాణ్ణీ, ఏడ్చే ఆడదాన్నీ ఎంతవరకు నమ్మచ్చంటారూ?

**అలాంటివాళ్ళు కనబడేంతవరకు... నమ్మొచ్చు!**

✦ మందమతి-మందుమతి... వీళ్ళీద్దర్లో ఎవడు మంచి భర్తకాగలుగుతాడు?



**ఒకడు ఇల్లు ఎక్కడుందో మర్చిపోయి...ఇంకోడు అసలు ఇల్లు వుందనే సంగతే మర్చిపోయి... ఇద్దరూ రారు ఇంటికి!... ఇద్దరూ మంచి భర్తలే!**



✦ అవకాశముంటే మీతో ఓ పెద్ద రాద్ధాంతం చేయించాలనుంది సార్! మీరు రెడీయేనా?

**సిద్ధాంతాలకి భయపడతా గానీ... రాద్ధాంతం అయితే రచ్చ రచ్చే... నేను ఎవర్రెడీ!**

✦ మా 'మిస్టర్ పెళ్ళాం' లోకి మీ ఎంట్రీ ఎలా జరిగింది గుండు మహాశయా?

**లోనికి ప్రవేశం(ఎంట్రీ) సంగతి సరే... మిస్టర్ పెళ్ళాన్ని 'మీ' అంటున్నారు... విప్పొచ్చుగా... ఆ 'లో'గుట్టు!**







✦ ఏడుకొండలవాడికి అందరూ తలనీలాలిస్తామని మొక్కుకుంటారు కదా... మరి, నిత్య గుండుగారూ, మీరైతే ఎలా మొక్కుకుంటారు?

**'ఆబ్లిగేషన్' వున్న అర్భకుణ్ణి చూసి... అతగాడివి ఇస్తానని మొక్కుకుంటా... తలనీలాలు. (ఆ మధ్య నాతో మీకేదో అవసరముందని చెప్పినట్టు గుర్తు)**

✦ ఇటీవల ఆ ఇరవైలక్షలకోట్ల జోకు విన్నప్పట్నుంచీ నాకింకా నవ్వాగడంలేదు... మరి మీకో?

**అంత 'కాస్టలీ' జోక్‌కి నవ్వకపోతే... నన్ను 'చీప్' అనుకుంటారేమో...!**




Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

హాస్యానందం చదవడానికి
అంత ఉవ్విళ్ళూరుతున్నారా?
అంత శ్రమ ఎందుకు?
చందాదారులుగా చేరండి!



సంవత్సరం చందా-రూ.300/-లు
2 సంవత్సరాలకి - రూ.500/-లు

మరిన్నీ వివరాలకై **9849630637** నంబరులో
సంప్రదించండి




With Jaquar Taps



Best Cartoon of the Month




**Sambamurthy Enterprises**
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548